రిపోర్టర్లు కావలెను

తొలి సమయం

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 259 బుధవారం 01-10-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-




## ట్రంప్ తీరుతో కీలకమైన భారత్‌ను కోల్పోయే ప్రమాదం ఉంది:

2లో

- భారత్ విషయంలో ట్రంప్ అనుసరిస్తున్న తీరును తప్పుబట్టిన జాన్ బోల్టన్
- సుంకాలు వాణిజ్యం గురించి కాకుండా కక్షతో విధిస్తున్నట్లుగా ఉందని విమర్శ



2లో

## హైదరాబాద్ లో మాంసం, మద్యం బంద్

- అక్టోబర్ 2న దసరా పండుగ అదే రోజున గాంధీ జయంతి
- గాంధీ జయంతి సందర్భంగా మద్యం, మాంసం అమ్మకాలు

## జూబ్లీహిల్స్‌లో వ్యూహం మార్చిన

# కమలదళం..!

హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బై పోల్ కోసం అన్ని రాజకీయ పార్టీల కుస్తీ పడుతున్నాయి. కాషాయం పార్టీ సైతం కసరత్తు స్పీడప్ చేసింది. ఇప్పటికే కమిటీలు వేసి కాలనీల్లో బూత్ మీటింగ్స్ నడిపిస్తోంది. మానిటరింగ్ కమిటీతో పార్టీ చీఫ్ రాంచందర్ రావు ప్రత్యేక సమావేశం నిర్వహించి.. ప్రస్తుతం ప్రచార వ్యూహాలు, టికెట్ రేసులో ఉన్నవారి పేర్లపై చర్చించినట్లు తెలుస్తోంది

హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బై పోల్ కోసం అన్ని రాజకీయ పార్టీల కుస్తీ పడుతున్నాయి. కాషాయం పార్టీ సైతం కసరత్తు స్పీడప్ చేసింది. ఇప్పటికే కమిటీలు వేసి కాలనీల్లో బూత్ మీటింగ్స్ నడిపిస్తోంది. మానిటరింగ్ కమిటీతో పార్టీ చీఫ్ రాంచందర్ రావు ప్రత్యేక సమావేశం నిర్వహించి.. ప్రస్తుతం ప్రచార వ్యూహాలు, టికెట్ రేసులో ఉన్నవారి పేర్లపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇంతకీ బీజేపీ లేటెస్ట్ జూబ్లీహిల్స్ రూట్ మ్యాప్ ఎంటో తెలుసుకుందాం.గ్రేటర్ హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక కోసం భారతీయ జనతా పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్, గరికపాటి మోహన్ రావు, చింతల రామచంద్రా రెడ్డి, గౌతంరావులతో బై పోల్ కి మానిటరింగ్ కమిటీ వేసింది అధిష్టానం.




నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు పార్టీ తరుపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బూత్ లెవల్ కమిటీలను ఏర్పాటు చేసుకుని చాపకింద నీరులా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాషాయ దళం క్యాంపెయినింగ్ కొనసాగిస్తోంది. ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలు, ఇక ముందు అనుసరించాల్సిన వ్యూహాలపై మానిటరింగ్ కమిటీతో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావు అత్యవసర భేటి అయ్యారు. బూత్ లెవల్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో పాటు కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలతో మమేకమయ్యేలా కార్యక్రమ్నాల చేపట్టాలని సూచించారు.జూబ్లీహిల్స్ ఓటర్ నాడీ తెలుసుకుని అందుకు తగ్గట్లు ప్రణాళికలు రచించుకుంటున్నారు. ముఖ్యంగా బీజేపీ తరపున అభ్యర్థి ఎవరన్నదానిపై పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. టికెట్ కావాలంటూ ఇప్పటి వరకు రాష్ట్ర నాయకత్వానికి వచ్చిన వినతులపైనా చర్చించినట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి తనకే మళ్లీ అవకాశం ఉంటుందన్న గట్టి ధీమాతో ఉన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా అన్ని కార్యక్రమాలు నియోజకవర్గంలో ఆయనే చూసుకుంటున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సపోర్ట్ తనకే ఉంటుందని, టికెట్ పక్కా లంకలకే అన్న ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. మరోవైపు జూబ్లీహిల్స్ బీజేపీ టికెట్ రేసులో లంకల దీపక్ రెడ్డి తర్వాత బలంగా వినిపిస్తున్న పేర్లు కీర్తి రెడ్డి, ఆకుల విజయ, వీరపనేని పద్మ. ఈ ముగ్గురు మహిళా కోటాలో తమకు అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారు. కీర్తిరెడ్డి గతంలోనూ జూబ్లీహిల్స్ టికెట్ ఆశించారు. కిషన్ రెడ్డి అనుచర వర్గం కావడం, ఆర్థికంగా బలంగా ఉండటం, మహిళా కేటగిరీ ఆమెకి కలిసి వస్తుందని అనుకుంటున్నారు. ఇప్పటికే ఆమె తన మనసులోని

మిగతా 2లో



## ముఖ్యమంత్రిని కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ..

- రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్ బహూకరణ
- జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో కలిసిన క్రికెటర్
- తిలక్ వర్మను అభినందించి, సన్మానించిన ముఖ్యమంత్రి
- క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి సీఎంను కలిసిన తిలక్ వర్మ

హైదరాబాద్: ఆసియా కప్ ఫైనల్‌లో రాణించిన తెలుగు యువ క్రికెటర్ తిలక్ వర్మ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా తిలక్ వర్మ... సీఎం రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్‌ను బహుమతిగా అందజేశారు.
క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి తిలక్ వర్మ ముఖ్యమంత్రిని కలిశారు. ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ విజయంలో తిలక్ వర్మ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, టూరిజం డిపార్టుమెంట్ ఎండీ క్రాంతి ముఖ్యమంత్రిని

మిగతా 2లో

## థర్మల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం... 9 మంది మృతి

తమిళనాడులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. చెన్నై సమీపంలోని ఎన్నోర్ థర్మల్ పవర్ ప్లాంట్‌లో నిర్మాణంలో ఉన్న ఓ భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘోర దుర్ఘటనలో తొమ్మిది మంది కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళితే, తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ కు చెందిన ఎన్నోర్ థర్మల్ పవర్ స్టేషన్‌లో కొత్త భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. శనివారం ఉదయం 10 గంటల సమయంలో కార్మికులు విధుల్లో నిమగ్నమై ఉండగా, భవనం ఒక్కసారిగా కూలిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక, విపత్తు నిర్వహణ బృందాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి.

- -పర్సంటేజీల దెబ్బకు కాంట్రాక్టర్లు పరార్!
- ఢిల్లీకి పంపేందుకు మూటలుంటయ్..గ్యారెంటీల అమలుకు ఉండవా?
- ఫీజు -రీయింబర్స్‌మెంట్‌ను మరిచారు
- -5 లక్షల భరోసాకార్డు ఎక్కడా..?
- -ప్రజల గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం బ్రేక్‌ఫాస్ట్‌ను బంద్

## పర్సంటేజీల దెబ్బకు కాంట్రాక్టర్లు పరార్!



**హైదరాబాద్:** రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పర్సంటేజ్‌లకు భయపడి టెండర్లు వేసేందుకు కాంట్రాక్టర్లు భయపడుతున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. పైసలు లేవంటూనే మల్లన్నసాగర్ నుంచి మూసీకి నీళ్లు తరలించేందుకు రూ. 7 వేల కోట్లతో ప్రాజెక్టు ప్రారంభించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఢిల్లీకి మూటలు కట్టేందుకు, కాంట్రాక్టర్ల దగ్గర కమీషన్లు తీసుకునేందుకు, బీహార్ ఎన్నికలకు పంపేందుకు ఉన్న పైసలు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేసేందుకు లేవా? అని ప్రశ్నించారు. మంగళవారం సిద్దిపేటలో కాంగ్రెస్ బాకీ కార్డులను




## తాగి వాహనం నడిపేవారు రోడ్డు టెర్రరిస్టులు

2లో

- డ్రగ్స్‌ను నిరోధించడమే ప్రథమ కర్తవ్యం
- వీవీపీలు బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ ఆపేయాలి
- హైదరాబాద్ సిటీ నూతన పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్

## పాకిస్థాన్‌లోని క్వెట్టాలో భారీ పేలుడు... 13 మంది మృతి!



పాకిస్థాన్‌లోని క్వెట్టా నగరంలో భారీ పేలుడు సంభవించింది. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో పారామిలిటరీ దళాలపై జరిగిన ఈ బాంబు దాడిలో కనీసం 13 మంది మృతి చెందగా, 32 మందికి పైగా గాయపడ్డారు. క్వెట్టాలోని ఫ్రాంటియర్ కోర్ కేంద్ర కార్యాలయం సమీపంలో రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ పేలుడు సంభవించింది. పేలుడు జరిగిన వెంటనే కాల్పుల మోత కూడా వినిపించింది.
ఈ పేలుడు ధాటికి చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఇళ్లు, భవనాల కిటికీల అద్దాలు పగిలిపోయాయి. బలూచిస్థాన్ ఆరోగ్య మంత్రి బఖ్త్ మహమ్మద్ కాకర్ ఈ దాడిని ధృవీకరించారు. ఈ ఘటనలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి, ఆ ప్రాంతంలో అత్యవసర పరిస్థితిని విధించారు. దాడులకు పాల్పడిన వారిని గుర్తించేందుకు భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి.



2లో

## సినీ ప్రముఖులతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల కీలక భేటీ

దిన పత్రిక
తొలి సమయం
బుధవారం 01 అక్టోబర్2025

# జూబ్లీహిల్స్‌లో వ్యూహం మార్చిన కమలదళం..!

మాట రాష్ట్ర నాయకత్వం ముందు పెట్టినట్లు తెలుస్తోంది.టికెట్ ఆశిస్తున్న మరో మహిళా నేత ఆకుల విజయ. రాష్ట్రంలో బీసీ చూట్టే రాజకీయం నడుస్తున్న వేళ జూబ్లీహిల్స్‌లో బీసీలకు అవకాశం ఇవ్వాలనే అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. ఆకుల విజయ బీసీ మహిళ. గతంలో మహిళా మోర్చా అధ్యక్షురాలిగా పనిచేయడం, రాష్ట్ర నేతల్లో కొద్దిమంది మద్దతు ఉండటంతో టికెట్ ఇస్తారన్న ఆశలు పెట్టుకున్నారు. అధికార కాంగ్రెస్ బీసీని బరిలోకి దించాలని చూస్తోందని.. బీజేపీ నుంచి కూడా బీసీనైన తనకు సీటు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. మరో బీజేపీ మహిళా నేత వీరపనేని పద్మ కూడా టికెట్ ఇస్తే పోటీ చేస్తానంటూ రిక్వెస్ట్ పెట్టుకున్నారు.మొత్తంగా ఓ వైపు జూబ్లీహిల్స్ లో గెలుపుకోసం వ్యూహాలు రచిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమలం పార్టీ.. గెలుపు గుర్రంగా ఎవరిని బరిలోకి దించుతుందన్న ఆసక్తి కంటిన్యూ అవుతోంది..! జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం ఉప ఎన్నికపై ప్రధాన పార్టీలు ప్రత్యేక దృష్టి సారించాయి. వచ్చే నెల మొదటి లేదా రెండో వారంలో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉండడంతో ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టాయి. ఇప్పటికే నాయకులు, కార్యకర్తలను నియోజకవర్గంలో మోహరించారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్(%మీూా మీఖ్రస్త్రుఖ్‌అ +శీజూఅఅఖ్‌ష్త్ర%) ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్ శాసనసభ స్థానం ఖాళీ అయింది. త్వరలో ఎన్నికల నిర్వహణ ఉంటుందన్న సంకేతాలను ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చింది.%ఈనెల 30వ తేదీన తుది ఓటరు జాబితా ప్రకటించనుండగా, ఆ తర్వాత ఎప్పుడైనా ఉప ఎన్నిక నోటిఫికేషన్ ప్రకటించే అవకాశముందని అధికార వర్గాలు చెబుతున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ఇది రెండో ఎన్నిక. రెండు కూడా గ్రేటర్ పరిధిలోని నియోజకవర్గాలు కావడం గమనార్హం. గతంలో కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత ప్రమాదంలో మరణించడంతో ఉప ఎన్నిక జరిగింది. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్‌లో బోణి కొట్టని కాంగ్రెస్.. కంటోన్మెంట్‌లో విజయం సాధించి సత్తా చాటింది. ఇప్పుడూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ అవే ఫలితాలు పునరావృతం చేయాలని అధికార పార్టీ భావిస్తోంది.ఉప ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా వ్యూహాత్మకంగా పార్టీలు ముందుకు సాగుతున్నాయి. అభ్యర్థి ఎంపిక నుంచి క్షేత్రస్థాయిలో ప్రణాళికల రూపకల్పన, అమలు వరకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నాయి. నియోజకవర్గంలో పార్టీ బలాబలాలు, సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటున్నాయి. ఏ ప్రాంతంలో ఏ నాయకుడికి బాధ్యతలు అప్పగించాలన్న దానిపైనా ప్రత్యేకంగా దృష్టి సారిస్తుండడం గమనార్హం. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్‌లకు ఎన్నికల బాధ్యతలు అప్పగించింది. పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఇతర నేతలనూ భాగస్వాములను చేస్తున్నారు.బీఆర్ఎస్ డివిజన్ల వారీగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు బాధ్యతలు అప్పగించింది. ఐదు బూత్‌లకో కార్పొరేటర్/మాజీ కార్పొరేటర్, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే పార్టీ శ్రేణులతో వారు సమావేశాలు నిర్వహిస్తున్నారు. గులాబీ పార్టీ నుంచి దివంగత గోపినాథ్ సతీమణి మాగంటి సుజాత బరిలో దిగుతుందని ఇప్పటికే కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సంకేతాలిచ్చారు. దీంతో ఆమె కాలనీలు, బస్తీల్లో గోపినాథ్ సంతాపసభలు నిర్వహిస్తున్నారు. గోపినాథ్ తనయలూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ఉప ఎన్నికల్లో విజయం లక్ష్యంగా బీజేపీ పావులు కదుపుతోంది. పార్టీ కార్యకర్తలతో రెండు పర్యాయాలు నాయకులు ఉప ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. అధికార పార్టీ నుంచి నవీన్ యాదవ్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి టికెట్ ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి పేరు కూడా తాజాగా తెరపైకి వచ్చింది. ఎమ్మెల్యే దానం నాగేందర్ జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరిగినా, ఆయన దానిని కొట్టి వేశారు. బీజేపీ నుంచి లంకల దీపక్‌రెడ్డి, కీర్తిరెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, మాధవీలత, డాక్టర్ పద్మవిపనేని, మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు మనుమడు ఎన్‌వీ సుభాష్ అభ్యర్థిత్వం ఆశిస్తున్నారు. వీరిలో ఎవరికి అవకాశం దక్కుతుందన్న దానిపై సస్పెన్స్ నెలకొంది.

# ముఖ్యమంత్రిని కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ..

మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల సరూర్ నగర్ మైదానంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన నేపథ్యంలో వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ వేడుకలో అతిపెద్ద బతుకమ్మ, అతిపెద్ద జానపద నృత్యంగా సరూర్ నగర్ బతుకమ్మ వేడుక రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.యువ క్రికెటర్ తిలక్ వర్మను అభినందించిన సిఎం రేవంత్‌రెడ్డి %దీఎ - జవశ్రీబ- స్త్రబంష్త్రశీఋఅ99 ఎ 30 ూవజ్‌ 2025 9:24 ూవీ% ఆసియా కప్- 2025 ఫైనల్ మ్యాచ్‌లో పాక్‌పై భారత్ విజయంలో కీలకపాత్ర పోషించిన యువ క్రికెటర్ తిలక్ వర్మ మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు ఆసియా కప్- 2025 ఫైనల్ మ్యాచ్‌లో పాక్‌పై భారత్ విజయంలో కీలకపాత్ర పోషించిన యువ క్రికెటర్ తిలక్ వర్మ మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను సత్కరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్‌ను తిలక్ వర్మ బహూకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పర్సంటేజీల దెబ్బకు కాంట్రాక్టర్లు పరార్!

విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేయాలని పార్టీ క్యాడర్‌కు పిలుపునిచ్చారు.%రేవంత్‌రెడ్డి ఊరూరా బెల్టుషాపులు, మైక్రో బ్రూవరీలు పెట్టి రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని మండిపడ్డారు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు, ప్రతి మహిళకు రూ. 55 వేలు బాకీ పడినట్టు చెప్పా రు. కాంగ్రెస్ పార్టీ మోసాలపై ప్రతి ఇంట్లోనూ చర్చ జరగాలని పేర్కొన్నారు. రైతుబంధు కింద తాము రూ 15 వేలు ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి పోయిన వానకాలం మొత్తానికే ఎగ్గొట్టారని, యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చి మిగతా వారికి ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12వేలు ఇచ్చారని పేర్కొన్నారు. కౌలు రైతుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలో సీలింగ్ ఉందని, 54ఎకరాల కంటే ఎవరికీ ఎక్కువ భూమి లేదని వివరించారు. 25 ఎకరాలు ఉన్నవారు మూడు శాతం మాత్రమేనని పేర్కొన్నారు. రూ. 4 వేల పెన్షన్ ఈ రోజుకూ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.రేవంత్‌రెడ్డివి గజనీకాంత్ మాటలని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. గాంధీల పేరు చెప్పి బాండ్ పేపర్ రాసిచ్చి ఇంటింటికీ పంచారని, వంద రోజుల్లో అమలు చేస్తామన్న గ్యారెంటీలు 700 రోజులైనా ఒక్క హామీ నెరవేర్చలేదని మండిపడ్డారు. అందుకే ఈ బాకీకార్డు విడుదల చేస్తున్నట్టు తెలిపారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్తున్నారని, ఎవరైనా అయ్యారా? అని ప్రశ్నించారు. మహాలక్ష్మి కింద ఇస్తామన్న రూ. 2,500, తులం బంగారం ఏమైందని నిలదీశారు.విద్యార్థులకు ఇస్తామన్న రూ. 5లక్షల భరోసా కార్డు ఒక్కరికైనా ఇచ్చారా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రెండు లక్షల ఉద్యోగాలు అన్నారని, కనీసం 5 వేల ఉద్యోగాలైనా ఇచ్చావా? అని రేవంత్‌రెడ్డిని నిలదీశారు. నిరుద్యోగ భృతి కింద రూ. 4 వేలు ఇస్తామని హుస్నాబాద్‌లో ప్రియాంకగాంధీ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. మార్పుమార్పు అని నమ్మించి ఏమార్చి రేవంత్‌రెడ్డి ప్రజల గొంతు కోశారని విమర్శించారు. 9 ఏండ్లలో కేసీఆర్ రూ. 20 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించారని, దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. కండ్లుండీ చూడలేని కబోదులు కాంగ్రెస్ పార్టీ నాయకులని మండిపడ్డారు.తమిళనాడు ప్రభుత్వం విద్యార్థులకు పొద్దున్నే టిఫిన్ పెడుతున్నదని రేవంత్‌రెడ్డి పొగిడారని, మరి కేసీఆర్ ప్రారంభించిన బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అధికారంలోకి వచ్చాక బంద్‌పెట్టింది ఎవరని హరీశ్‌రావు ప్రశ్నించారు. గ్రీన్ చానల్‌పెట్టి హాస్టళ్లకి నిధులు విడుదల చేస్తానన్నారని, కానీ కనీసం తిండిపెట్టే పరిస్థితే లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఫ్యూచర్ సిటీకి ఆరు లేన్ల రోడ్ల వేస్తారట కానీ, ఉన్న రోడ్లను మాత్రం పట్టించుకోవడం లేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. ముఖ్యనాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# తాగి వాహనం నడిపేవారు రోడ్డు టెర్రరిస్టులు

మద్యం సేవించి వాహనం నడిపేవారు రోడ్డు టెర్రరిస్టులతో సమానమని హైదరాబాద్ సిటీ నూతన పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నగరంలో అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడే ప్రసక్తే లేదని చెప్పారు.%ప్రజల సంక్షేమం, శ్రేయస్సే ముఖ్యంగా పీపుల్ వెల్ఫేర్ పోలీస్ విధానాన్ని తీసుకువస్తున్నామని, పాత అధికారులు చేపట్టిన కార్యక్రమాలను కొనసాగిస్తూనే సీపీగా కొత్త సంస్కరణలు తీసుకురావడానికి తన వంతుగా కృషి చేస్తానని వీసీ సజ్జనార్ చెప్పారు. మంగళవారం నగర నూతన సీపీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత బంజారాహిల్స్‌లోని ఐసీసీసీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటివరకు పండుగలు, ఉత్సవాలన్నీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించామని, అదే తరహాలో మత సామరస్యాన్ని కొనసాగిస్తూ నగరంలో ఎలాంటి కమ్యూనల్ గొడవలు కాకుండా చూసుకుంటామని చెప్పారు.హైదరాబాద్ నగరంలో డ్రగ్స్‌పై , రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపుతామని, పీడీ యాక్టులు పెడతామని సజ్జనార్ హెచ్చరించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో ప్రధాన సమస్య డ్రగ్స్ అని, దీనివల్ల యువత, వారి కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయని చెప్పారు. డ్రగ్స్ కేసులో పట్టుబడిన వారి కేసులు తిరిగి పరిశీలిస్తామని, నిందితుల డేటాబేస్ తయారు చేస్తామని చెప్పారు. డ్రగ్స్ సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇరత రాష్ట్రాల డ్రగ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో సమన్వయం చేసుకుంటామని చెప్పారు.డ్రగ్స్ విషయంలో ఇప్పుడున్న టీమ్ బాగానే పనిచేస్తున్నదని, అవసరమైతే మరింత సిబ్బందిని కేటాయించి డ్రగ్స్ రవాణాను అరికడతామని చెప్పారు. రోజుకో కొత్తరకం సైబర్ నేరాలు వెలుగుచూస్తున్నాయని, సైబర్ నేరాలను అరికట్టేందుకు హైదరాబాద్ పోలీసులు అనేక చర్యలు చేపట్టారని చెప్పారు.సైబర్ నేరగాళ్లు ఎక్కువగా వృద్ధులను టార్గెట్ చేసి మోసం చేస్తున్నారన్నారు. సైబర్ నేరాలపై అవగాహన లేక చాలామంది మోసపోతున్నారని, ఓటీపీలు, డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి ఫ్రాడ్‌లపై నగర ప్రజలు అవగాహన పెంచుకోవాలని, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరుతో వచ్చే ప్రకటనలు, కాల్స్, సోషల్‌మీడియా యాప్స్‌పై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సజ్జనార్ సూచించారు. డిజిటల్ అరెస్టుల పేరుతో వచ్చే కాల్స్‌ను నమ్మవద్దని సూచించారు.ఆన్‌లైన్ బెట్టింగ్‌తో యువత బాగా చెడిపోతున్నదని సజ్జనార్ చెప్పారు. ఈజీమనీ కోసం యువత బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పెట్టి నష్టపోతున్నదని, ఒకకేసులో కొడుకు చనిపోయిన తెల్లవారే తండ్రి కూడా చనిపోయారని.. ఈ కేసు తనను చాలా బాధపెట్టిందన్నారు. ముఖ్యంగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేయవద్దని సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయర్స్, వీఐపీలను కోరారు. కల్తీ ఆహారంపై ప్రత్యేక దృష్టి పెడతామని, ఇందుకోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి, నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.డ్రంకెన్ డ్రైవర్స్ రోడ్ టెర్రరిస్టులని, వారు సూసైడ్ బాంబ్‌లాంటి వారని సజ్జనార్ పేర్కొన్నారు. డ్రంకెన్ డ్రైవ్‌పై తనిఖీలు ముమ్మురం చేస్తామని, ఎవరైనా మద్యం తాగి రోడ్లపైకి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎవరైనా డ్రంకర్స్ వాహనం నడుపుతూ ప్రమాదం జరిగితే అమాయకులు బలవుతున్నారని, అటువంటి వారిపట్ల కఠినంగా ఉంటామని చెప్పారు. నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, జీఎస్టీ తగ్గిన తర్వాత వాహనాల కొనుగోళ్లు పెరిగాయని సజ్జనార్ తెలిపారు. ఈ ట్రాఫిక్ సమస్యను తగ్గించడమే లక్ష్యంగా పని చేస్తామని సీపీ చెప్పారు. సరైన ప్రణాళికతో ప్రజల రోడ్డు సమయం ఆదా చేయడానికి కృషి చేస్తామన్నారు.సీసీటీవీలు చాలా ముఖ్యమని, నగరంలోని ప్రతీ బిల్డింగ్‌పై సీసీ కెమెరాలు ఉండేలా చేస్తామని సీపీ చెప్పారు. పోలీసుల్లో ఉత్తమంగా విధులు నిర్వర్తించిన వారిని గుర్తించి వారికి రివార్డులు, రికగ్నేజేషన్ కల్పిస్తామని సీపీ చెప్పారు. సివిల్‌మ్యాటర్‌తో పాటు ఇల్లీగల్ విషయాల్లో పోలీసులు తలదూరిస్తే కఠిన చర్యలుంటాయని సజ్జనార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ సీపీ విశ్వప్రసాద్, జాయింట్ సీపీలు జోయల్‌డేవిస్, పరిమళ హనానూతన్, డీసీపీలు అపూర్వరావు, శ్వేత, శిల్పావల్లి, రశ్మిపెరుమాళ్, ధారాకవిత, లావణ్యనాయక్, చంద్రమోహన్, చైతన్యకుమార్, వైవీఎస్ సుధీంద్ర, బాలస్వామి, రాహుల్‌హెగ్డే, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.మంగళవారం ఉదయం సరిగ్గా 8.28గంటలకు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా వీసీ సజ్జనార్ బాధ్యతలు చేపట్టారు. దుర్గాష్టమి, మంగళవారం మంగళప్రదమైన రోజుగా కర్ణాటక ప్రజలు భావిస్తారు. ఈ క్రమంలోనే దుర్గాష్టమి కూడా కలిసిరావడంతో తన కూతుళ్లతో కలిసి ఐసీసీసీకి వచ్చిన సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు. హోం సెక్రటరీగా బదిలీ అయిన పాత సీపీ సీవీ.ఆనంద్.. సజ్జనార్‌ను ఐసీసీసీలో స్వాగతించి ఆయనకు బాధ్యతలు అప్పగించారు. సర్వమత ప్రార్థనల నడుమ సజ్జనార్ సీపీగా బాధ్యతలు స్వీకరించారు.

# సినీ ప్రముఖులతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల కీలక భేటీ



తెలుగు సినిమా పరిశ్రమను దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్న పైరసీ భూతం వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరో తెలిసి సినీ ప్రముఖులు నివ్వెరపోయారు. తాము ప్రచారం చేస్తున్న బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులే పైరసీ ముఠాలకు నిధులు సమకూరుస్తున్నారనే చేదు నిజం వారిని తీవ్రమైన షాక్‌కు గురి చేసింది. ఈ విషయం తెలియడంతో, భవిష్యత్తులో బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన ఎలాంటి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనకూడదని టాలీవుడ్ ఏకగ్రీవంగా నిర్ణయించుకుంది.

ఇటీవల భారీ పైరసీ ముఠాలను అరెస్ట్ చేసిన హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు, ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేసేందుకు మంగళవారం నగరంలో సినీ పరిశ్రమ పెద్దలతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అగ్ర హీరోలు చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, నాగచైతన్యతో పాటు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, పలువురు దర్శకులు, డిజిటల్ మీడియా కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా పోలీసులు ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పైరసీ ముఠాల పనితీరును వివరించారు. సినిమాలు థియేటర్లలోకి రాకముందే హెచ్‌డీ క్వాలిటీ ప్రింట్లు ఎలా బయటకు వస్తున్నాయో చూసి అందరూ ఆశ్చర్యపోయారు. డిజిటల్ మీడియా సంస్థల సర్వర్లలో ఉన్న బలహీనమైన సైబర్ భద్రతను ఆసరాగా చేసుకుని హ్యాకర్లు సినిమాలను దొంగిలిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ హ్యాకర్లకు, పైరసీ ముఠాలకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు భారీగా డబ్బు చెల్లిస్తున్నారని ఆధారాలతో సహా వివరించారు.ఈ మొత్తం వ్యవహారం తెలుసుకున్న డిజిటల్ మీడియా కంపెనీలు తమ సైబర్ భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేసుకుంటామని, సర్వర్ల రక్షణ కోసం మరింత ఖర్చు చేస్తామని హామీ ఇచ్చాయి. తెలుగు సినిమా పరిశ్రమను కాపాడటానికి పోలీసులు చేస్తున్న కృషిని హాజరైన సినీ ప్రముఖులందరూ మనస్ఫూర్తిగా అభినందించారు.పైరసీ ముఠా గుట్టురట్టు చేసిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు త్వరలోనే ఓటీటీ పైరసీ కంటెంట్ సైట్ అయిన 'ఐబొమ్మ' నిర్వాహకులను పట్టుకుంటామని చెప్పారు. దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి, అధునాతన పరికరాలు వాడి పైరసీ ముఠాను పట్టుకున్నామని, త్వరలో 'ఐబొమ్మ' నిర్వాహకులను కూడా అరెస్ట్ చేస్తామని సీవీ ఆనంద్ వెల్లడించారు.

# ట్రంప్ తీరుతో కీలకమైన భారత్‌ను కోల్పోయే ప్రమాదం ఉంది:

రష్యా నుంచి పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తున్న చైనాను వదిలి, కేవలం భారత్‌పై టారిఫ్ పేరుతో ఆంక్షలు విధించడం సరికాదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీరును ఆ దేశ మాజీ జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్ విమర్శించారు. భారత్ విషయంలో ట్రంప్ అనుసరిస్తున్న విధానాన్ని ఆయన తప్పుబట్టారు. చైనా, రష్యాను విడిచిపెట్టి కేవలం భారత్‌పై సుంకాలు విధించడమేమిటని ఆయన ప్రశ్నించారు.

ఈ సుంకాలను వాణిజ్యం గురించి కాకుండా వ్యక్తిగత కక్షతో విధిస్తున్నట్లుగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ట్రంప్ అనాలోచిత నిర్ణయాల వల్ల అమెరికా ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వామిని కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ కొన్ని లక్ష్యాలతో రెండోసారి అధికారంలోకి వచ్చారని, అందుకోసం ఆయన దేనికైనా సిద్ధమవుతున్నారని విమర్శించారు.అమెరికా రాజకీయాల్లో ఏమాత్రం ఆమోదయోగ్యం కాని విధంగా ఆయన వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. అమెరికాలో గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి పరిస్థితులు రాకూడదని జాన్ బోల్టన్ ఆకాంక్షించారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత ఇల్లు కూల్చివేత.. ఉత్తర ప్రదేశ్‌లో రాజకీయ దుమారం

రోడ్డు విస్తరణలో భాగంగా ఒలింపియన్, హాకీ మాజీ ఆటగాడి ఇంటిలో కొంత భాగాన్ని అధికారులు కూల్చివేయడం ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో రాజకీయ దుమారం రేపింది. ఈ కూల్చివేతపై కాంగ్రెస్ సహా విపక్షాలు విమర్శలు చేస్తుండగా, కూల్చివేతలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని మాజీ ఆటగాడి భార్య స్పష్టం చేశారు.1980 ఒలింపిక్స్‌లో భారత్ స్వర్ణపతకం సాధించిన జట్టులో మహమ్మద్ షాహిద్ సభ్యుడు. 2016లో ఆయన మృతి చెందారు. షాహిద్ పూర్వీకుల ఇల్లు కచేరీ-సంధహా మార్గంలో ఉంది. రోడ్డు విస్తరణలో భాగంగా అధికారులు ఆ ఇంటిలోని కొంత భాగాన్ని బుల్డోజర్లతో కూల్చివేశారు.ఈ కూల్చివేతపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్మశ్రీ మహమ్మద్ షాహిద్ ఇంటిని బీజేపీ ప్రభుత్వం కూల్చివేసిందని, ఇది కేవలం ఇల్లు కాదని, దేశ క్రీడా వారసత్వానికి నిదర్శనమని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. కాశీలోని ప్రముఖులను అవమానించే బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరని ఆయన అన్నారు.

ఆజాద్ సమాజ్ పార్టీ అధినేత, ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ కూడా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బీజేపీ బుల్డోజర్ ప్రభుత్వానికి మానవత్వం, దేశ వీరులపై గౌరవం లేవని మండిపడ్డారు. అయితే ఈ కూల్చివేతకు సంబంధించి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని షాహిద్ భార్య పర్వీన్ పేర్కొన్నారు. ఈ మేరకు తమకు నష్టపరిహారం కూడా అందిందని తెలిపారు.

# హైదరాబాద్ లో ఎల్లుండి మాంసం, మద్యం బంద్

దసరా పండుగ వేళ (అక్టోబర్ 2) హైదరాబాద్ లో మాంసం, మద్యం బంద్ కానుంది. అదే రోజున గాంధీ జయంతి రావడంతో వీటిపై నిషేధం ఉండనుంది. ఆ రోజున నగరవ్యాప్తంగా మాంసం విక్రయాలపై సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని రిటైల్ మాంసం దుకాణాలు, చికెన్ సెంటర్లు, స్లాటర్ హౌస్‌లను (కబేళాలు) అక్టోబర్ 2న తప్పనిసరిగా మూసి ఉంచాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు.

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా ఈ నిబంధనను పాటిస్తున్నట్లు కమిషనర్ తన ప్రకటనలో గుర్తుచేశారు. జీహెచ్ఎంసీ చట్టం 1955, సెక్షన్ 533%దీ% కింద స్టాండింగ్ కమిటీ చేసిన తీర్మానం ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. ఈ ఉత్తర్వులను కఠినంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సాధారణంగా దసరా పండుగ రోజు మాంసం అమ్మకాలు అత్యధికంగా ఉంటాయి. ఈసారి గాంధీ జయంతి కారణంగా దుకాణాలు మూసివేయాలన్న ఆదేశాలు రావడంతో విక్రయదారులు ఆందోళన చెందుతున్నారు. పండుగ సీజన్‌లో వ్యాపారంపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు వాపోతున్నారు. దీంతో మాంసం ప్రియులు దసరా వేడుకల కోసం ఒకరోజు ముందుగానే మాంసం కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ఒడిశా టూ రాజస్థాన్ ఒడిశా నుంచి రాజస్థాన్‌కు హైదరాబాద్



ఒడిశా నుంచి రాజస్థాన్‌కు హైదరాబాద్ మీదుగా గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రూ. 6.25 కోట్ల విలువైన గంజాయిని రాచకొండ ఎస్ఓటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు మీడియాకు వెల్లడించారు.%రాజస్థాన్, జోదాపూర్ ప్రాంతానికి చెందిన విక్రమ్ విష్ణోయ్ అలియాస్ వికాస్ వృత్తిరీత్యా డ్రైవర్. రాజస్థాన్‌లోని జోదాపూర్ ప్రాంతంలో గంజాయి స్మగ్లింగ్ చేసే ముఠాలో ఏజెంట్‌గా పనిచేసే దేవిలాల్ ద్వారా డీసీఎం యజమాని అయిన రామ్‌లాల్, రాజస్థాన్‌లోని ఆయా ప్రాంతాలలోని స్మగ్లరకు గంజాయి సైప్లై చేసే అయూబ్‌ఖాన్‌లతో పరిచయం ఏర్పడింది. ఒడిశా మల్కాన్‌గిరి నుంచి రాజస్థాన్‌కు గంజాయి రవాణా చేస్తే ఒకో ట్రిప్పుకు రూ. 5 లక్షలు ఇస్తామంటూ విక్రమ్ విష్ణోయ్‌కి ముఠా సభ్యులు హామీ ఇచ్చారు.ఈ మేరకు టాటా అల్ట్రా ట్రక్ వాహనాన్ని విక్రమ్‌కు ఇచ్చి, అందులో రాజస్థాన్ నుంచి మహారాష్ట్ర నాందేడ్ వరకు ఐరన్ లోడ్‌ను వేసి పంపించారు. నాందేడ్‌లో లోడ్ ఖాళీ చేసిన విక్రమ్ హైదరాబాద్ నుంచి ఖమ్మంకు వెళ్లాడు. అక్కడ తన వాహనంలో సిమెంట్ సంచులు నింపుకున్నాడు, తన వాహనంలోని ట్రాలీ భాగంలో వెనుక వైపు సిమెంట్ సంచులు వేసి ముందుభాగాన్ని ఖాళీగా ఉంచాడు.ఆ తరువాత ఒడిశాలోని మల్కానిగిరి ప్రాంతానికి వెళ్లి ఒక గుర్తుతెలియని వ్యక్తి నుంచి 1210 కిలోల గంజాయి ప్యాకెట్లను తన వాహనంలో లోడ్ చేయించాడు. ఎవరికి అనుమానం రాకుండా వెనుక సిమెంట్ సంచులుండగా ముందు గంజాయి ప్యాకెట్లను నింపుకొని తిరిగి రాజస్థాన్‌కు బయలుదేరాడు. హైదరాబాద్ మీదుగా రాజస్థాన్ వెళ్తుండడంతో విశ్వసనీయ సమాచారం అందుకున్న మహేశ్వరం ఎస్ఓటీ జోన్ బృందం, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులతో కలిసి కొత్తగూడెం క్రాస్‌రోడ్డు వద్ద విక్రమ్ విష్ణోయ్ డ్రైవ్ చేస్తూ వస్తున్న వాహనాన్ని ఆపారు.అందులో తనిఖీలు నిర్వహించగా భారీ ఎత్తున గంజాయి బయటపడింది. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద లభించిన రూ. 6.25 కోట్ల విలువైన గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి సంబంధించిన కీలక ముఠా సభ్యుల కోసం గాలింపు చేపట్టారు. ఈ సమావేశంలో ఎస్ఓటీ ఎల్బీనగర్ అదనపు డీసీపీ షకీర్ హుస్సేన్, ఏసీపీ పి.సత్తయ్య, మహేశ్వరం ఇన్‌స్పెక్టర్ ఎస్ఓటీ సీపీ రవికుమార్ బృందం, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు శుభవార్త.. ఇకపై ఆన్ లైన్ లో ప్రసాదం ఆర్డర్ చేసుకోవచ్చు!

అయ్యప్ప స్వామి భక్తులకు శబరిమల ఆలయ కమిటీ శుభవార్త తెలిపింది. శబరిమల వరకూ రాలేని భక్తులు తమ ఇంటి వద్దకే స్వామి వారి ప్రసాదాన్ని తెప్పించుకునే వీలు కల్పిస్తున్నట్లు పేర్కొంది. ఆన్ లైన్ లో ఆర్డర్ చేస్తే స్వామి వారి ప్రసాదాన్ని ఇంటికే పంపిస్తామని తెలిపింది. మరొక నెల రోజుల్లో ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని ట్రావెన్‌కూర్ దేవస్వోం బోర్డు ప్రకటించింది. కౌంటర్ బిల్లింగ్ మాడ్యూల్ సాయంతో ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు వెల్లడించింది.

## అమ్మవారి ఆశీస్సులతో అందరం బాగుండాలి.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి.



తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 30దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో బాగుండాలని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి కోరారు. మంగళవారం రాజపేట, ఏదుల, చెన్నారం, గోపాల్పేట, పొల్కేపహాడ్, బుద్ధారం గ్రామంలో శరన్నవరాత్రుల్లో భాగంగా గ్రామాల్లో ప్రతిష్టించిన దుర్గ మాత మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. గ్రామస్తుల కోరిక మేరకు ఏదుల గ్రామంలోని పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాననీఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, ఏదుల గ్రామ కాంగ్రెస్ నాయకులు సుఖేందర్ రెడ్డి, నాయకులు కొంకి వెంకటేష్, యాపర్ల రాంరెడ్డి, మధుసూదన్ గౌడ్, సురేష్ గౌడ్, సురేందర్, జానకి రాములు, రమేష్, శివన్న, అబ్దుల్లా, అచ్యుత రామారావు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### యాదవ ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో గ్రంథాలయం ఏర్పాటు.



తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 30 శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో యాదవ ప్రభుత్వ ఉద్యోగస్తుల ఆర్థిక సహకారంతో శ్రీకృష్ణ యాదవ యువజన సంఘం భవనంలో ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని ఉద్యోగస్తులు ప్రారంభించారు. మౌలిక వస్తువులు. పోటీ పరీక్ష పుస్తకాలు రోజువారి దినపత్రికలు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చింతలయ్య. గౌరవ అధ్యక్షులు నక్క భాస్కర్. కన్వీనర్ వసంతం రాజు. ఉపాధ్యక్షులు రాస్మాల బాలస్వామి పాల్గొన్నారు.

### 50 వేలకు నుంచి తీసుకెళ్లరాదు ఎస్ఐ.




తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 30 స్థానిక ఎన్నికలు కోడు అమల్లోకి వచ్చినందున. 50 వేలకు మించి నగదు తీసుకు వెళ్ళరాదు ఎస్సై హిమబిందు సూచించారు. స్థానిక పోలీసులు ఎక్సైజ్ అధికారులు తనిఖీలు ప్రారంభించామని ఆమె తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు. ఒక వ్యక్తి పరిమితికి మించి నగదు తీసుకెళ్తే సరైన పత్రాలు చూపించాలని లేకపోతే నగదును సీజ్ చేస్తామని. తనిఖీల సమయంలో సరైన పత్రాలు చూపించలేకపోయినా.తర్వాత డాక్యుమెంట్స్ సమర్పిస్తే డబ్బులు తిరిగి ఇస్తాం అన్నారు.

### పలు మండపాలలో దుర్గామాతను దర్శించుకున్న మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.



తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 30మండల అధ్యక్షులు వనం రాములు మరియు పట్టణ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల సందర్భంగా షాగాపూర్ గ్రామంలో మరియు పెబ్బేర్ పట్టణంలోని భవాని సేన మరియు కర్రే స్వామి పిలుపు మేరకు చౌడేశ్వరి టెంపుల్ లోని అమ్మవారిని అలాగే కన్యకపరమేశ్వరి టెంపుల్ మండపాలలో వెలిసిన సరస్వతి అవతారములో ఉన్న దుర్గామాతలను నిర్వాహకుల ఆహ్వానం మేరకు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పెబ్బేరు మండలం పెబ్బేరు పట్టణం నాయకులు సాదరంగా ఆహ్వానించి గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారిని ఘనంగా సత్కరించారు.గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో,కఠిన దీక్షలతో లోకకళ్యాణం కోసం మహిళలు,భక్తులు దుర్గామాతను పూజించడం సంస్కృతి, సాంప్రదాయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం అని అన్నారు.గౌరవ నిరంజన్ రెడ్డి గారి వెంట. మండల అధ్యక్షులు వనం రాములు, పట్టణ పార్టీ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కరుణ శ్రీ సాయినాథ్ వైస్ చైర్మన్ కర్రేస్వామి నందిమల్ల అశోక్, రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, మన్యం, బాల్ చంద్ర రెడ్డి, మధు, ఎల్లారెడ్డి, వీరస్వామి, మొగులయ్య, విశ్వరూపం, హరి శంకర్, నాయుడు, మజీద్, రాజశేఖర్,సాయి రెడ్డి, సాదేవుడు, దేరంగుల శీను నక్కల రవీందర్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్యామలమన్యం, జక్కుల, రవి,బీచుపల్లిగౌడుగు, శాంతన్న, బీచ్పల్లి సిద్దు, మూర్తి, సాయి, తదితరులు ఉన్నారు.


# అక్టోబర్ 02 వ తేదిన ఇల్లందు సింగరేణి గ్రౌండ్ లో దసరా జమ్మి వేడుకలు.

**ముఖ్య అతిధిగా ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య .**

**జమ్మి వేడుకకు హాజరుకానున్న సిని ప్రముఖులు**

**హైపర్ ఆది,వినోద్,సన్ని,కెవు కార్తీక్,సింగర్ సిగ్మా.**

తొలి సమయం, ఇల్లందు.సెప్టెంబర్, 30.జమ్మి వేడుకలలో భాగంగా టౌన్ కాంగ్రెస్ కమిటి అధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుందు ఎర్పాటు చేసిన పత్రికా సమావేశంలో పాల్గోని దసరా ఉత్సవాలలో భాగంగా అనాధి కాలం నుండి ప్రతి ఎడాది ఇల్లందు లో నిర్వహించే జమ్మి వేడుకలు ఈ సంవత్సరం సింగరేణి గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుంది అని,ఈ వేడుకకు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిధి గా



హాజరుకానున్నారు అని,వచ్చే ప్రేక్షకులను ఆనంద పరిచెందుకు జబర్దస్త్ ట్రూప్ తో పాటు,భక్తి శ్రేద్ధలతో ఈఏడాది నూతనంగా జమ్మి చెట్టు,పాలపిట్ట ఏర్పాటు చేయడం జరుగుంది అని కావున వేలాది తరలి వచ్చి జమ్మి వేడుకలలో పాల్గోని విజయవంతం చేయవల్సిందిగా కోరిన ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ టౌన్,మండల పార్టీ అధ్యక్షులు దొడ్డా డానియల్,పులి సైదులు,పట్టణ కార్యదర్శి ఎం డి జాఫర్,టౌన్ నాయకులు మాదుగుల సాంబమూర్తి,బోళ్ళ సూర్యం,చిల్లా శ్రీను,మండల నాయకులు జానీ,చెన్నూరి శ్రీను తదితరులు పాల్గోన్నారు

# మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లి బాబు

తొలి సమయం, కామేపల్లి, సెప్టెంబర్, 30. శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కామేపల్లి మండలంలో మరియు పండితాపురం గ్రామంలో కొమ్మినేపల్లి శరత్ సెంటర్, కొత్త కాలనీ తిరపయ్య సెంటర్ మరియు పలు మండపాలను సందర్శించి కొలువై ఉన్న అమ్మవారి ని మాజీ జెడ్పిటిసి బిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. సృష్టిలో శక్తికి ధైర్యానికి ప్రతిరూపం దుర్గా అమ్మవారని, అమ్మవారి దయవలన ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు ఉండాలని, అదేవిధంగా గ్రామాలలో పంటల తో పచ్చగా కళకళలాడాలని, కోరుకున్నారు. తదనంతరం కొత్త కాలనీ సెంటర్లో శ్రీ మేరా మాయాడి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నాయక్ యువసేన యూత్ నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని మల్లి బాబు యాదవ్ ప్రారంభించారు. తదనంతరం గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ అర్హులైన ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇండ్లు మంజూరు అవుతాయని, రాని వాళ్లు ఆందోళన



చెందాల్సిన అవసరం లేదని, వీలైనంత తొందరగా నిర్మించుకోవాలని, ప్రతి సోమవారం నిర్మాణం స్థాయిని బట్టి నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే బిల్లులు పడతాయని తెలిపారు. వచ్చే నెల 9వ తారీకు నుండి జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి హయాంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మనమంతా పూర్తి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జునరావు, ఎస్ కె రబ్బానీ పాషా, మేకల లక్ష్మీనారాయణ శీలం పుల్లయ్య, చల్ల మల్లయ్య మేకల మహేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి యాసంగి వరి ధాన్యం కింటాకు 500 రూపాయలు బోనస్ వెంటనే చెల్లించాలి.

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్**

తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 30.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ ఇల్లందు మండల కమిటీల ఆధ్వర్యంలో రైతాంగానికి యాసంగి వరి ధాన్యం కింటాకు ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ను వెంటనే చెల్లించాలని ఏవో గారికి వినతి పత్రం అందించడం జరిగింది.

అనంతరం ఏఐయుకేఎస్ ఇల్లందు మండల అధ్యక్షులు జూకంటి గాంధీ అధ్యక్షతన జరిగిన సభలో ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయని రాజులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి యాసంగి వరి ధాన్యం కింటాకు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చింది. గత సంవత్సరం రైతులు ప్రభుత్వం బోనస్ అందిస్తుందనే ఉద్దేశంతో గంపెడు ఆశలతో ప్రభుత్వానికి ధాన్యం అమ్మారు కానీ నేటికీ సంవత్సరం గడుస్తున్న రైతాంగానికి బోనస్ అందలేదు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే గత బోనస్ను చెల్లించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో అధికారం కోసం ప్రజలకు అనేక వాగ్దానాలు చేసింది అందులో ప్రధానమైన వాగ్దానాలు రైతులకు రైతుబంధు ఇస్తామని వరి ధాన్యానికి కింటాకు 500 రూపాయల చొప్పున బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చింది ఇవే కాక ఆరు గ్యారంటీలు 420 హామీలు ఇచ్చింది అధికారం చేతికి వచ్చిన తర్వాత వాటి అమలులో ఎలాంటి చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదన్నారు. మోసపూరిత మాటలతో పాత ప్రభుత్వాల బాటలోన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుస్తోందని వృద్ధులు, వికలాంగులు, మహిళలు, నిరుద్యోగులు ఇలా అనేకమంది మోసపోయారన్నారు. ముఖ్యంగా రైతాంగాన్ని నట్టేట ముంచారన్నారు రైతాంగానికి రైతుబంధులేదు బోనస్ అతిగతి లేదు ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన




హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

ఇది ఇలా ఉంటే ప్రకృతి వైపరీత్యం అతివృష్టి వల్ల రైతులు ప్రతి మొక్కజొన్న వరి తదితర పంటలను వేసి తీవ్రంగా నష్టపోయారు అన్నారు దీనికి తోడు యూరియా కొరతతో రైతుల పరిస్థితి పెనం మీద నుంచి జారిపోయిలో పడ్డ చందంగా మారిందన్నారు. రోజుల తరబడి ఎరువుల షాపుల ముందు ఆకలి దప్పులు మరిచి క్యూ లైన్ లో నిలబడి అనారోగ్యాలపాలు అవుతూ ఉన్నారు. ఇంత జరుగుతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతల పట్ల కరుణించడం లేదన్నారు ఈ స్థితిలో రైతులు ఆందోళన బాట పట్టాల్సి నా పరిస్థితి ఏర్పడిందని ఇందులో భాగంగానే ఈరోజు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో ఇల్లందు ఏవో ఆఫీస్ లో ఏవో గారికి వినతి పత్రం ఇచ్చామని ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ మండల నాయకులు ఏఐయుకేఎస్ డివిజన్ మండల నాయకులు రేసు బోసు, శ్రీరామ్ కోటన్న ,అజ్మీర అచ్చా ,వాంకుడోత్ శంకర్, ఎలూరు శాంతారావు, అజ్మీర రమేష్ ,బాదావత్ రమేష్, భూక్య పాషా, ఇస్లావత్ కోటేష్ మోడెం రాంబాబు బానోత్ వీరన్న బాలస్వామి ఎదలపెల్లి సావిత్రి కోరం ముత్తక్క బాదావత్ విజయ భూక్య విజయ గూగులోతు వీరు గుగులోతు వినోద్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణే ఆర్ఎస్ఎస్ ధ్యేయం.





తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 30 రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పెబ్బేరు పట్టణంలో ఆర్ఎస్ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఇట్టి కార్యక్రమానికి ప్రధాన బోధికులు రాజ వర్ధన్ రెడ్డి హైకోర్టు అడ్వకేట్ గారు పాల్గొని దేశ పరిరక్షణ కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కృషి చేస్తుందని, 100 సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్, మన సంస్కృతి, పౌర నియమావళి అనే అంశాలు ప్రతి పౌరుడిలో పంచ పరివర్తన్ నిర్మింప చేసేందుకు సంఘం కృషి చేస్తుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు పాల్గొన్నారు.

## వనపర్తి ఎస్పీ కార్యాలయంలో ఆయుధపూజ బతుకమ్మ సంబరాలు.






తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 30వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సతీమణి అపర్ణ ఆధ్వర్యంలో వేడుకలు సుఖ సంతోషాలతో సౌభాగ్యాలతో విలసిల్లాలి. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి. వనపర్తి జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ పిలుపుదసరా పండుగను పురస్కరించుకొని దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్ ఆయన సతీమణి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బండి అపర్ణ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు సంబరాలు నిర్వహించారు.ఈ బతుకమ్మ సంబరాలు వేడుకలలో జిల్లాలోని పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆటపాటలు బొడ్డెమ్మలు. కోలాటాలు. అందరినీ ఆకట్టుకునే విధంగా సంబరాలు నిర్వహిస్తున్నారు. ఆ తర్వాత దసరా పండుగ సందర్భంగా నవరాత్రి దుర్గ మాత దుర్గాష్టమి వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని సాయుధ దళ పోలీస్ కార్యాలయంలో పోలీస్ ఆయుధాలకు ఆయుధపూజను నిర్వహించారు. పోలీసుల ఆయుధాలకు వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీసులు ఉపయోగించే ఆయుధాలకు వాహనాలకు ఎలాంటి ఆటంకం అవరోధం కలగకుండా ఉండాలన్న సంకల్పంతో బ్రాహ్మణులు మంత్రోచ్ఛరణాల మధ్య పూజలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతేకాక శాంతి భద్రతలు పరిరక్షణలో నేరాల నియంత్రణలో పోలీస్ శాఖ సఫలీకృతం కావాలని దుర్గామాత కరుణ కటాక్షాలు జిల్లా పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు కృషిచేస్తూ అందుబాటులో ఉంటూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని విజయదశమి శాంతి సౌభాగ్యాలు విరసిల్లెల దుర్గామాత ఆశీస్సులు అందించాలని ఆయన వేడుకున్నారు. ఈ సందర్భంగా దసరా పండుగ దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజలకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలిపారు. బతుకమ్మ సంబరాల సందర్భంగా సాంప్రదాయ ఉత్సవాన్ని ప్రతి ఒక్కరు పంచుకోవాలని. తెలంగాణ రాష్ట్రంలో పూలను పూజించే సాంస్కృతి చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. పూలనే దేవతగా కొలిచే ఈ పండుగ తెలంగాణ వ్యాప్తంగా ఎంతో అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం విశేషం అని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మకు ప్రతిబింబించే పండుగని ఇలాంటి వేడుకలు సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని అని పిలుపునిచ్చారు. బతుకమ్మ సంబరాల సందర్భంగా జిల్లాలోని పోలీస్ సిబ్బంది పోలీస్ కుటుంబాలు మహిళా పోలీసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మలను సాంప్రదాయ శైలిలో రూపొందించిన వారికి ప్రత్యేక బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎస్పీ సతీమణి బండి అపర్ణ. వనపర్తి సాయుధ దళ అదనపు ఎస్పీ వీరారెడ్డి. వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు. వనపర్తి సిఐ కృష్ణ. కొత్తకోట సిఐ రాంబాబు. స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్. రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసు. అప్పలనాయుడు. రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ వినోద్. సురేందర్. సీసీఎస్ ఎస్ఐ జయన్న తోపాటు జిల్లాలోని ఎస్ఐలు మహిళ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల ద్వారా పార్టీ బలోపేతం అవుతుంది



తొలి సమయం, భద్రాద్రి కొత్తగూడెంబీసెప్టెంబర్, 30. ఎన్సీపీ ఎన్డీఏ మహాకూటమి తరపున స్థానిక ఎన్నికల బరిలో దిగునున్న పార్టీ అభ్యర్థులు. . స్థానిక ఎన్నికల్లో ఎంపిటిసి, జెడ్పిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులను ఎన్సిపి పార్టీ తరఫున బరిలో నిలపనున్నట్లు తెలిపారు.ఎన్సిపి పార్టీ, ఎన్డిఏ మహాకూటమిలో భాగస్వామిగా ఉందని పేర్కొన్నారు.జాతీయ అధ్యక్షులు అజిత్ దాదా పవర్ ఆదేశాల మేరకు పట్టున్న 5 జిల్లాల్లో మొత్తం 370 మంది అభ్యర్థులను ఖరారు చేస్తున్నామని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల ద్వారా పార్టీ బలోపేతం అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎన్సిపి పార్టీ అభ్యర్థులు ప్రజల్లో చాపకిందా నీరులా దూసుకుపోతున్నారని సంతోషం వ్యక్తం చేశారు.పార్టీ కార్యాచరణ సిద్ధంగా ఉందని, రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడం తథ్యం అని అన్నారు. త్వరలోనే శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యుల అభ్యర్థులను ప్రకటించి, ప్రజా క్షేత్రంలో పర్యటనలు చేసేలా వ్యూహం రూపొందిస్తున్నామని వెల్లడించారు. పార్టీ జాతీయ అధ్యక్షులు అజిత్ దాదా పవర్‌ను తెలంగాణకు తీసుకొచ్చి, సిద్ధాంత చర్చలు,భారీ బహిరంగ సభలుద్వారా పార్టీ అజెండాను ప్రజలకు వివరించనున్నామని తెలిపారు. తెలంగాణలో ఎన్సిపి పార్టీ కీలక నిర్ణయాత్మక శక్తిగా మారబోతోందని ఘంటాపథంగా ప్రకటించారు. స్థానిక ఎన్నికల్లో విజయం సాధిస్తామని ముక్తకంఠంతో విశ్వాసం వ్యక్తం చేశారు.మద్దిశెట్టి సామేలు, ఎన్సిపిపార్టీ ఎన్డీఏ కూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు.

## గుర్తుతెలియని అనాధ శవానికి అంత్యక్రియలు జరిపిన గ్రామపంచాయతీ సిబ్బంది




తొలి సమయం సమయం దంతాలపల్లి సెప్టెంబర్ 30:దంతాలపల్లి మండల కేంద్రంలోని బస్ స్టేషన్ లో గుర్తుతెలియని ఒక వృద్ధుడు మృతి చెందాడు, అతని పూర్తి వివరాలు తెలియని పరిస్థితిలో మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సిబ్బంది, ఎస్ఐ రాజు, ఆశ పోయిన వెంకన్న, కార్యదర్శి ఆధ్వర్యంలో మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు, గ్రామపంచాయితీ సిబ్బంది నీ ఎస్ ఐ రాజు కార్యదర్శి వెంకన్న అభినందించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సభ్యులు సైదులు, నాగమ్మ ,ఎలేంద్ర, ఉప్పలయ్య, మల్లమ్మ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా దేవి అవతారంలో దర్శనమిచ్చిన వాసవి మాత





### నవదుర్గల అలంకరణలో చిన్నారు వేషధారణ అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 30పెబ్బేరు మండలంలోని దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు తొమ్మిదో రోజు మంగళవారం దుర్గా దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచే అమ్మవారి మూలవిరాట్తో పాటు ఉత్సవ విగ్రాహానికి ఆలయ అర్చకులు పంచామృతాభిషేకాలు, ప్రత్యేకపూజలునిర్వహించారు. పట్టణానికి చెందిన ఆర్యవైశ్య దంపతులు పూజలో కూర్చుకున్నారు. ఆర్యవైశ్య మహిళలు తమ చిన్నారులకు నవ దుర్గల అలంకరణ చేశారు. వారికి హారతులు ఇచ్చి వారిని అమ్మవారి ప్రతి రూపాలుగా కొలిచారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆలయానికి చేరుకొని అమ్మవారికి పూజలు చేశారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవరశెట్టి మహేష్ ఆయనకు సాదరంగా ఆహ్వానం పలికారు. మాజీ మంత్రితో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పురుషులు, మహిళలు పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం తీరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేసి మహిళలు, చిన్నారులు బతుకమ్మ ఆడారు. అనంతరం ఆలయ అర్చకులు మహా మంగళహారతి నీరాజనం ఇచ్చి భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. దాతల సహకారంతో ఆర్యవైశ్య సంఘం సభ్యులు అన్నప్రసాదం, అల్పాహారం వితరణ చేశారు.

# వనపర్తి కి కలికితురాయి కోర్టు కాంప్లెక్స్ నూతన భవనం.





తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 30 భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నూతన కోర్ట్ భవనం. వచ్చేనెల 5 తేదీన 12 కోర్టు భవన నిర్మాణాలకు శంకుస్థాపన. ముందుచూపుతో రాబోయే 100 సంవత్సరాల దృష్టి పెట్టుకొని ప్రజలకు సౌకర్యార్థం సౌలభ్యం కోసం ఉండాలని లక్ష్యంతో వచ్చే నెల అక్టోబర్ 5 న వనపర్తి జిల్లా సమీపంలోని నాగవరం గ్రామ శివారు లో దగ్గర 12 కోర్టు సముదాయాల నూతన భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నూతన కోర్టు భవనాల నిర్మాణం కోసం 720 కోట్ల రూపాయలను కేటాయించిన నేపథ్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో ఒకే చోట ప్రజలకు సౌలభ్యం కోసం 12 కోర్టు భవనాలను సమీకృత న్యాయస్థానం నూతన భవనాలకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అనిల్ కుమార్ జూకంటి తో పాటు హైకోర్టు జస్టిస్ మాధవి దేవి ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వీరితోపాటుగా శ్రీ జస్టిస్
డి నాగార్జున ప్రస్తుత తెలంగాణ ఈ ఆర్ సి చైర్మన్ గారు, శ్రీ జస్టిస్ సాంబశివ నాయుడు గారు, వనపర్తి జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ సురభి గారు వనపర్తి సూపర్డెంట్ పోలీస్ శ్రీ రావుల గిరిధర్ గారు తెలంగాణ రాష్ట్ర సోనీ సీటర్ అడ్వకేట్స్, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్స్ తెలంగాణ హైకోర్టు ద్వారా అసోసియేషన్ అధ్యక్షులు మరియు వనపర్తి జిల్లా న్యాయమూర్తి ఎం ఆర్. సునీత తో పాటుగా ఉమ్మడి జిల్లా న్యాయమూర్తులు న్యాయవాదులు ఆయా జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు, మరికొంతమంది ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు తెలుస్తుంది.
ఇప్పటికే ఈ ప్రాంతంలోని మరి కుంట దగ్గర మెడికల్ కళాశాల. జిల్లా కలెక్టర్ కార్యాలయం. జిల్లా ఎస్పీ కార్యాలయాలు నిర్మాణాలు పూర్తి చేసుకున్నాయి. అతి త్వరలో నిర్మించబోయే జె ఎన్ టి యు ఇంజనీరింగ్ కళాశాల తో పాటు కేంద్రీయ విద్యాలయం. నర్సింగ్ కళాశాల కూడా ఇదే ప్రాంతంలో నిర్మిస్తున్నారు. నాగవరం గ్రామ శివారులోని సర్వే నెంబర్ 200 నెంబర్ లో దాదాపు 81 కోట్ల రూపాయలతో 20 ఎకరాల విశాలమైన ప్రదేశంలో కోర్టు సమదాయ భవనాలను నిర్మిస్తున్నారు. వనపర్తి నూతన కోర్టు సముదాయాల భవనాల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం కలిసి ఇప్పటికే నిధులను మంజూరు చేసింది. ఈ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి .కిరణ్ కుమార్ మరియు వారి ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మరియు న్యాయవాదులు కలిసి శరవేగంగా పనులను ప్రారంభించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు.
అందులో భాగంగానే అక్టోబర్ 5 న అందరికీ అందుబాటులో ప్రజల అభీష్టం మేరకు భావితరాల భవిష్యత్తు కోసం ప్రజలకు సౌలభ్యం కోసం ఈ కోర్టు భవనాలు నిర్మిస్తున్నట్లు తెలుస్తుంది. దిన దినానికి ఎంతో అభివృద్ధి చెందుతున్న వనపర్తి జిల్లా కేంద్రంలో కోర్టు భవనాల నిర్మాణం పూర్తయితే వనపర్తి జిల్లా భవిష్యత్తు తరాలకు కలికితురాయిగా మారబోతుంది. 10o2 కోర్టు భవనాలను ఒకే చోట నిర్మిస్తూ ప్రజలకు కక్షిదారులకు కోర్ట్ కేసు క్లైంట్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల సౌకర్యాలతో చూడముచ్చటగా అన్ని అంగుళాలతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు. పచ్చని పంట పొలాల మధ్య ఇప్పటికే అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఇక్కడ నెలకొనడం ఈ ప్రాంతం దినదినానికి మరో హైటెక్ సిటీగా మారిందని చెప్పడంలో సందేశం లేదు. జిల్లా కేంద్రానికి సమీపంలోని అందరికీ అందుబాటులో ఈ కోర్టు భవనం నిర్మిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోర్టు భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వం 2021లో అనుమతులు ఇచ్చింది ఇందుకు సంబంధించిన నిధులను కూడా విడుదల చేసింది. ఇప్పటికే రాష్ట్రంలో తెలంగాణ హైకోర్టు భవనంతో పాటు మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లాలో అన్ని కోర్టు భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు తెలుస్తుంది. ప్రస్తుతం వనపర్తి లో ఆర్డిఓ ఆఫీస్ సమీపంలో ఉన్న పాత కోర్టు భవనం పూర్తిగా జుడిషర్ కి సంబంధించిన భవనం కాబట్టి రాబోయే రోజుల్లో ఇతర కోర్టు అవసరాలకు మాత్రమే ఉపయోగించుకుంటారని జ్యుడీషియల్ కు సంబంధించిన పాత భవనం నిరుపయోగంగా లేకుండా ఇతర అవసరాల కోసం ఉపయోగిస్తారు.
కొంతమంది కోర్టు భవన నిర్మాణం పై విమర్శలు రాద్ధాంతం చేస్తున్నారు. ప్రజలకు అందుబాటులో లేకుండా దూరంలో నిర్మిస్తున్నారని ప్రశ్నిస్తున్న న్యాయవాదులు గతంలో ఒక విధంగా ఇప్పుడు ఒక విధంగా వ్యవహరించడం మంచిది కాదని పలువురు సూచిస్తున్నారు. జిల్లా కేంద్రం రోజురోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో ఇప్పటికే బైపాస్ రోడ్డు తో పాటు కలెక్టర్ కార్యాలయం. జిల్లా ఎస్పీ కార్యాలయం. మెడికల్ కళాశాల. త్వరలో నిర్మించబోయే జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలతో పాటు. కేంద్రీయ విశ్వవిద్యాలయం. నర్సింగ్ కళాశాలలో ప్రతి ఒక్కటి కూడా మరి కుంట ప్రాంతంలో నిర్మిస్తున్నారని విలువైన భూముల ధరలు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం 20 ఎకరాల స్థలాన్ని రాష్ట్రంలో ఎక్కడ కేటాయించిన విధంగా వనపర్తి లో నిర్మిస్తున్న 12 కోర్టు సముదాయ భవనాలకు స్థలం కేటాయించడం అర్షించదగ్గ విషయమని ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. ప్రజల అవసరాలు రాబోయే భావితరాలను దృష్టిలో పెట్టుకొని ఈ కోర్టు భవనం నిర్మిస్తున్నట్టు తెలుస్తుంది. వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి కిరణ్ కుమార్ మరియు వారి ఎగ్జిక్యూటివ్ కమిటీ మరియు న్యాయవాదులు కలిసి చరిత్రలో ఒక మైలురాయి దాటే విధంగా న్యాయస్థానం చిరకాలం అద్దంపట్టే విధంగా చుట్టుపక్కల అందంగా నిర్మించే విధంగా వారి ప్రయత్నాలు హర్షించదగ్గ విషయం. ఏది ఏమైనప్పటికీ భవిష్యత్తు తరాల కనుగుణంగా ఆలోచించాలి కానీ, ఈర్ష .అసూయ మంచిది కాదని మంచి పనులకు స్వాగతించాలని పలువురు మేధావులు విజ్ఞప్తి చేస్తున్నారు. సు విశాలమైన 20 ఎకరాల స్థలం అక్కడ లభించడం వల్లనే ఈ భవనం అన్ని భవనాలకు సమీపంలో నిర్మిస్తున్నట్లు తెలుస్తుంది.

# ఆత్మ యత్నానికి పాల్పడిన బిఆర్ ఎస్ నాయకుడు బానోత్ రవికుమార్ ను పరామర్శించిన మాజీ బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు



### అక్రమాలు దౌర్జన్యాలు ఆపకుంటే ప్రజా క్షేత్రంలో పరాజయం తప్పదని హెచ్చరించిన బిఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు..

తొలి సమయం, మహబూబాబాద్ సెప్టెంబర్ 30: ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలానికి చెందిన చెందిన బిఆర్ఎస్ నాయకు బానోత్ రవి పలుఉరు మాజీ ప్రజా ప్రతినిధులుఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మధు,మాజీ మంత్రి సత్యవతి,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర,కందాళ, చంద్రావతి తదితర ప్రముఖులు బానోత్ రవికి పరామర్శించారు.
అధికార పార్టీ నాయకులు,వారి ప్రోద్భలంతో పోలీసుల వేధింపులకు తాళలేక గిరిజనుడు, బీఆర్ఎస్ నాయకుడు బానోత్ రవి ఆత్మహత్యకు ప్రయత్నించారని వారు అన్నారు రవి సోమవారం సాయంత్రం పోలీస్ కమిషనర్ కార్యాలయం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ఒడిగట్టడంతో గమనించిన స్థానికులు ఆయన్ను ఆస్పత్రికి తరలించారు. పోలీసుల అరాచకత్వాన్ని వారు తీవ్రంగా ఖండించారు.అక్రమాలు,అరాచకాలు, దౌర్జన్యాలు, వేధింపులకు వెంటనే స్వస్తి పలకాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో ఘోర పరాజయం తప్పదని హెచ్చరించారు.తమతో పాటు, బీఆర్ఎస్ కొండంత అండగా ఉ భరోసానిచ్చారు.రవికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందిగా డాక్టర్లను వారు కోరారు.

దిన పత్రిక
తొలి సమయం
బుధవారం 01 అక్టోబర్2025

## ఇనుగుర్తి మండలానికి దసరా కానుకగా పోలీస్ స్టేషన్.

### ఇనుగుర్తి మండల సాధనలో ఉద్యమకారుల పాత్ర మరువలేనిది.చిన్నాల కట్టయ్య



తొలి సమయం: ఇనుగుర్తి, సెప్టెంబర్ 30: ఇనుగుర్తి మండల కేంద్రానికి 13 గ్రామాలతో పోలీస్ స్టేషన్ మంజూరు చేస్తూ 116 జీవోను విడుదల చేయడమే కాకుండా 45.15 కోట్లతో కార్మిక ఉపాధి శిక్షణ కర్మగారాల శాఖ సహకారంతో ఆరు కొత్త అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీంతో ఇనుగుర్తి మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు, కాగా పోలీస్ స్టేషన్,అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరు కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇనుగుర్తి వాసులు బాణాసంచ కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురెలి సతీష్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నాల కట్టయ్య మాట్లాడుతూ మండల సాధనలో ఉద్యమకారుల పాత్ర మరువలేనిదని పోరాటాలతో సాధించిన ఇనుగుర్తి మండలం పూర్తిస్థాయి కార్యాలయాలతో దసరా కానుకగా రూపాంతరం చెందడానికి సహకరించిన ముఖ్యమంత్రి సలహాదారుడు  వేం నరేందర్ రెడ్డి ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే మురళి నాయక్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కొమ్ములవంచ గ్రామ నివాసికి గ్రూప్ వన్ ఫలితాలలో ఎంపీడీవో పోస్టు



తొలి సమయం నర్సింహుల పేట సెప్టెంబర్ 30: తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాలలో నర్సింహులపేట మండలం కొమ్ములవంచ ( హున్యా తండాకు )చెందిన  జాటోత్ కిషోర్ కుమార్ తండ్రి శ్రీహరి  గ్రూప్ వన్ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించి ఎంపిడిఓ పోస్టుకు  సెలక్ట్ అయిన విషయం తెలిసి మండల ప్రజలు హర్షం  వ్యక్తం చేశారు.

## దళిత బిడ్డకు ఘన సన్మానం.

### నకరికంటి మధు గ్రూప్ 2 లో  సాధించిన సబ్ రిజిస్టార్



తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 30 తొర్రూర్ మండల కేంద్రం రిక్షా కాలనీకి చెందిన నకరికంటి మధు గ్రూప్ 2 లో సబ్ రిజిస్టార్ ఉద్యోగంసాధించిన సందర్భంగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య  తొర్రూర్ డివిజన్ ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వారదాశి వెంకటరత్నం ఏమి ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు మాంకాళి బుచ్చయ్య గారలు సంయుక్తంగా మాట్లాడుతూ

గ్రూప్ 2 లో విజయాలు సాధించిన మాదిగ బిడ్డలందరికీ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు భవిష్యత్తులో ప్రభుత్వం అందించే అన్ని రకాల సౌకర్యాలను వినియోగించుకొని తల్లిదండ్రుల కష్టాలను గుర్తుంచుకొని ఒక క్రమ పద్ధతిలో చదువును సాధించాలని పట్టుదలతో  ఒక లక్ష్య సాధన కొరకు కృషిచేసి ఉన్నత పదవులను పొందాలని కోరారు ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగ బిడ్డలు పొందాలంటే చదువు పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ కనబరుస్తూ సామాజిక దృక్పథాన్ని కలిగి ఉండి ఉన్నత స్థానాలను పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర జిల్లా నాయకులు తాటికాయల సురేందర్ గుండాల రంజిత్ కుమార్ ఈదురు రమేష్ ఎర్ర వెంకన్న బందు యాకయ్య జేరిపోతుల రవీందర్ ఎల్తూరి మల్లేష్ మధు తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## దసరా పండుగ వేళ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులు పస్తులేనా.

తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 30.అన్ని శాఖలకు జీతాలు ఇచ్చారు కానీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు ఏ పాపం చేశారు: కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల ఆవేదన.తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ వివిధ శాఖలో  పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చారు. కానీ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు నాలుగు నెలల నుంచి జీతాలు రాక తీవ్రవస్థలు ఎదుర్కొంటున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం అన్ని శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు జీతాలు ఇవ్వకుండా ఎందుకు ఆలస్యం చేస్తుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.దసరా పండుగ వేళ మేమందరం పస్తులుండాలని కార్మికులు మనోవేదను వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వెంటనే జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# డీసీఎం ఢీకొని యువ జర్నలిస్టు మృతి..!

**ద్విచక్ర వాహనంపై వస్తుండగా దళిత పెల్లి గ్రామ సమీపాన ఘటన**

**తలకు గాయాలై రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి**

**న్యూస్ ఇండియా తెలుగు దినపత్రిక స్టేట్ బ్యూరో రిపోర్టర్ గా పనిచేస్తున్న దర్దెపల్లి గ్రామానికి చెందిన యువ జర్నలిస్టు తాళ్ళపెల్లి వెంకన్న గౌడ్ గా గుర్తింపు**



తొలి సమయం డెస్క్ హైదరాబాద్ సెప్టెంబర్ 30జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని దర్దెపల్లి గ్రామానికి చెందిన తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు గౌడ్ (38 ) అనే యువకుడి హైదరాబాద్ లో నివాసం ఉంటూ న్యూస్ ఇండియా జాతీయ తెలుగు దిన పత్రికలో స్టేట్ బ్యూరో గా పని చేస్తున్నాడు. 9 రోజుల క్రితం వెంకటేశ్వర్లు  భార్య ప్రసవించగా సొంత గ్రామానికి వచ్చినట్లు తెలుస్తోంది. మంగళవారం మల్లంపల్లి గ్రామ శివారులో ఉన్న భారత్ పెట్రోలియం బంకు లో పెట్రోల్ పోసుకుని తిరిగి తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా కంబాల కుంట దర్గా సమీపంలో టౌన్ తొర్రూరు మీదుగా వస్తున్న డీసీఎం వాహనం అతివేగంతో వచ్చి ఢీ కొట్టడంతో వెంకటేశ్వర్లు తలకు తీవ్ర గాయాలై ఒక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడికి భార్య 9 రోజుల కుమారుడు ఉన్నట్లు సమాచారం.వెంకన్న గ్రామంలో అందరితో కల్మషం లేకుండా మాట్లాడుతూ కలిసి మెలిసి ఉండేవాడని గ్రామస్త

## ఎంపీటీసీ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి.

**రాజకీయ పార్టీ నాయకులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



తొలి సమయం, మహబూబాబాద్ సెప్టెంబర్ 30:జిల్లాలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల (నియమావళి) పాటించి, సహకరించాలని సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు, మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బందితో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు, సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, (ఎన్నికల నియమావళి) నీ పాటిస్తూ ఎన్నికలు సజావుగా నిర్వహణకు సహకరించాలన్నారు, ఎన్నికల నిబంధనలకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, నామినేషన్ల ప్రక్రియ, స్కూటీని, ఖర్చుల వివరాలు, ఎన్నికలు నిబంధనలు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రేనర్స్ ప్రవీణ్ తెలిపారు,

మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ సిపిఓ అశోక్, బ్యాలెట్ బాక్స్ మేనేజ్మెంట్ డిపిఓ హరిప్రసాద్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ ఆర్టీవో జైపాల్ రెడ్డి, ట్రైనింగ్ మేనేజ్మెంట్ డిఇఓ దక్షిణామూర్తి, మెటీరియల్ మేనేజ్మెంట్ అదనపు కలెక్టర్ రెవిన్యూ అనిల్ కుమార్, ఎక్స్పెండిచర్ వెంకటేశ్వర్లు, అబ్జర్వర్ మేనేజ్మెంట్ డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, బ్యాలెట్ పేపర్ డిఆర్డిఓ మధుసూదన రాజు, మీడియా కమ్యూనికేషన్ మేనేజ్మెంట్ డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, హెల్ప్లైన్ గ్రీవెన్స్ పుల్లారావు, నివేదికలు సమర్పణ జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎంసిఓసి, ఎక్స్పెండిచర్ అకౌంట్స్, మానిటరింగ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, హౌసింగ్ పీడీ హనుమ, నియమించడం జరిగింది, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి మండలానికి ముగ్గురు చొప్పున అధికారులు నియమించడం జరిగింది, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ ఎస్ టి,వీడియో వింగ్, తదితర ఎన్నికల నిర్వహణ కమిటీలకు ప్రత్యేక అధికారులను నియమించి ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు,

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సురేష్ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ మార్నేని వెంకన్న, బిజేపీ కె.శ్యామ్ సుందర్, మలోత్ బాబు, టిడిపి పి.బి.రామారావు,  సిపిఐ టి.సందీప్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షలు రాఘవ రెడ్డి, మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్షుతో పాటు ఆరోగ్యం..

# డబ్బు ఖర్చులేని సింపుల్ హెల్త్ సీక్రెట్స్!!

**చాలామంది తాము ఆరోగ్యంగా ఉండటం లేదని బాధపడుతుంటారు. ఏం చేసినా ఆరోగ్యం రావడంలేదని మదన పడుతుంటారు. మరికొందరు వయసు పెరుగుతున్న కొద్దీ ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతూ ఉంటారు. బాధలు, ఆలోచనలు, ఆందోళనలు పక్కన పెట్టి ప్రతీ ఒక్కరూ చెయ్యాల్సిన చిన్న చిన్న పనులు ఉన్నాయి. అవి డబ్బుతో కూడుకున్న పనులు కూడా కాదు. ఇక వాటిని అనుసరిస్తే కచ్చితంగా ఆరోగ్యం మీ సొంతం అయ్యి తీరుతుంది. ఇక ఆయుష్షు తో పాటు ఆరోగ్యం కోసం ఆలోచించే వారి కోసం సింపుల్ చిట్కాలను ఇక్కడ మీకందిస్తున్నాం. ఈ మూడే యువతలో అనారోగ్యాలకు కారణం ఒక వ్యక్తి ఆరోగ్యం కానీ ఆయుష్షు కానీ వారి జీవన విధానం పై ఆధారపడి ఉంటుంది. మనం తీసుకునే ఆహారం, మన లైఫ్ స్టైల్ , శారీరక శ్రమ, మానసిక ఒత్తిడిని బ్యాలెన్స్ చేసుకోవడం వంటి అంశాలపై మన ఆరోగ్యంతో పాటు మన ఆయుష్షు కూడా ఆధారపడి ఉంటుంది. ప్రస్తుత సమాజంలో పరుగుల ప్రపంచంలో ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టకుండా పరుగులు పెడుతున్న యువత, సమయానికి నిద్ర పోరు. సమయం ప్రకారం భోజనం చెయ్యరు. శరీరానికి చేటు చేసే జంక్ ఫుడ్స్ తినటానికి అలవాటు పడుతున్నారు.**





శారీరక శ్రమ అసలే లేదు. తీరా అనారోగ్యాల బారిన పడిన తర్వాత ఆరోగ్యం కోసం వెంపర్లాడుతున్నారు. ఈ మూడు పనులు క్రమపద్ధతిలో చేస్తే ఆరోగ్యం, ఆయుష్షు ఇక ఆ పరిస్థితి రాకుండా ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా పాటించవలసిన చిన్న చిన్న నియమాలు ఉన్నాయి. ఆ నియమాలలో మొదటిది వ్యాయామం చేయటం. రెండవది సరైన ఆహారం. మూడవది కంటి నిండా నిద్ర. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా శరీరాన్ని దృఢంగా ఉంచుకోవడమే కాకుండా, మానసికంగానూ దృఢత్వం లభిస్తుంది. మనిషి ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామం ఎంతగానో దోహదం చేస్తుంది. ఒత్తిడిని తగ్గించడానికి వ్యాయామం ఎంతగానో ఉపయోగపడుతుంది. కాబట్టి ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు తమ జీవితంలో వ్యాయామం చేయడాన్ని ఒక భాగం చేసుకోవాలి.  ఈజీగా బరువును తగ్గించే నాలుగు వంటింటి పదార్థాలు ఇవే!! నిద్ర, ఆహారం విషయంలో గుర్తు పెట్టుకోవాల్సిన అంశాలివే సరైన సమయానికి నిద్రపోవడం, అనవసరమైన ఆందోళనలు మనసుకు తీసుకోకుండా ఉండడం, ప్రశాంతంగా జీవించడానికి ప్రాధాన్యతనివ్వడం, ఉదయాన్నే సూర్యోదయాన వాకింగ్ చేయడం వంటి లక్షణాలు మనిషి ఆయుర్దాయాన్ని, ఆరోగ్యాన్ని పెంచుతాయి. రోజూ కనీసం 8 గంటలైనా నిద్రపోవాలి. నిద్ర మనిషికి లేచిన తరువాత పని చేసే శక్తిని, ఉత్సాహాన్ని ఇస్తుంది. ఇక ఆహారం విషయంలో జాగ్రత్త వహించాలి. తాము ఏం ఆహారం తీసుకుంటున్నాం? ఏ సమయానికి భోజనం చేస్తున్నాం? తాము తినే ఆహారంలో పోషకాలు ఎన్ని ? వంటి వివరాలను గుర్తించి తదనుగుణంగా ఆహారం తీసుకోవాలి. బయట జంక్ ఫుడ్స్ కు గుడ్ బై చెప్పాలి.రూ. 8 కోట్ల విలువైన ఫ్లాట్ కొనుగోలు చేసిన సమంత.. ఎక్కడంటే..! జీవనశైలి మార్పులతో మంచి ఆరోగ్యం... ఆపై మంచి ఆయుష్షు వ్యాయామం, ఆహారం, నిద్ర మూడు విషయాల్లో జాగ్రత్తలు తీసుకుని జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు అని వైద్య నిపుణులు పదే పదే చెబుతున్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసుకుంటే రోగాల బారి నుండి బయటపడతారు. అంతేకాదు అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉన్నవారి ఆయుష్షు కూడా పెరుగుతుంది. అందుకే ఆయుష్షు, ఆరోగ్యం రెండూ కావాలంటే ఈ జీవన విధానం అలవాటు చేసుకోండి.

తొలి సమయం



# నా కలల రచన.. తెలంగాణ కళ

భారత వాణిజ్య, పారిశ్రామిక మండళ్ల సమాఖ్య (ఫిక్కీ) మహిళలకోసం 'ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్' అనే ప్రత్యేక విభాగాన్ని నడుపుతున్నది. హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త రీతూషా దీనికి చైర్ పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. బిజినెస్ ఫ్యామిలీ నుంచే వచ్చినా.. తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించి.. మహిళా ఆంత్ర ప్రెన్యూర్లకు దిక్సూచిగా మారారు. తనదైన పరిశోధనతో తెలంగాణ కళలపై ఒక పుస్తకాన్నీ తీసుకువస్తున్నారు రీతూ. ఆ ప్రయాణం ఆమె మాటల్లో.. నేను పుట్టి పెరిగింది హైదరాబాద్‌లోనే. నాన్న శివశంకర్ అగర్వాల్ పేరున్న వ్యాపారవేత్త. రబ్బరు ట్యూబుల ఎగుమతి-దిగుమతి వ్యాపారం చేసేవారు. నేను పెండ్లాడింది కూడా హైదరాబాదీనే. మా వారు అమిత్ షా. హరిద్వార్ హొటల్స్, క్రీమ్‌స్టోన్, స్కూప్స్ ఐస్‌క్రీమ్స్ తదితర వ్యాపారాలు ఉన్నాయి. పెండ్లయిన నాటి నుంచి నేను కూడా కుటుంబ వ్యాపారంలో పాలుపంచుకుంటున్నా. మా మామగారు కూడా నన్ను ఎంతగానో ప్రోత్సహించేవారు.





అయినా సరే ఎక్కడో చిన్న అసంతృప్తి. నాకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు కావాలనిపించేది. అందుకే రెండో బిడ్డ పుట్టాక జువెలరీ డిజైనింగ్, డైమండ్ గ్రేడింగ్, జెమాలజీ క్షుణ్నంగా అధ్యయనం చేశాను. నేను డిజైన్ చేసిన నగలతో ఎగ్జిబిషన్లు కూడా నిర్వహించాను. వాటికి మంచి స్పందన లభించేది. దీంతో 'రీతూస్ కస్టమైజ్డ్ డిజైనర్ జువెలరీ' పేరిట నగల తయారీ సంస్థను నెలకొల్పాను. ఆభరణాల వ్యాపారం నాకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది. సృజనాత్మక డిజైనర్‌గా నన్ను సమాజానికి పరిచయం చేసింది. నా జీవితంలో ఇదో ముఖ్యమైన మలుపు. ఓ సంస్థను సమర్థంగా నిర్వహించడం సులభమైన విషయం కాదు. ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి. అన్నిటినీ చిరునవ్వుతో ఎదిరించాను. నా కల నిజం చేసుకున్నాను.

**నలుగురి కోసం**

నా వంతుగా సమాజానికి ఎంతోకొంత తిరిగిఇవ్వాలనే ఉద్దేశంతో నేను, మా తమ్ముడు, అతని స్నేహితులు తలోచేయి వేసి.. కృపా ఫౌండేషన్ స్థాపించాం. దుర్గాబాయి దేశ్‌ముఖ్ పాఠశాలతో పాటు, బేగంపేట్‌లోని అంధ విద్యార్థుల బడిలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఆ విద్యా సంస్థల అవసరాలను బట్టి ఆర్థిక సాయం అందిస్తున్నాం. మా ఫౌండేషన్ ద్వారా దాదాపు ఎనభై మంది పేద పిల్లలు ఉన్నత చదువులకు వెళ్లారు. ప్రయోజకులు అయ్యారు. మన చుట్టూ ఉన్న మనుషుల ముఖంలో నవ్వు కనిపిస్తేనే మనం సంతోషంగా ఉండగలం అని నమ్ముతాన్నేను. నాకు తొలినుంచీ చేనేత వస్త్రాలంటే ప్రాణం. నా దగ్గర అన్ని రకాల నేత చీరలూ ఉన్నాయి. అందులోనూ ఇక్కత్ బాగా నచ్చుతుంది. ఒకసారి పుట్టపాక వెళ్లాను. అక్కడ తేలియా రుమాల్ తయారీ విధానం నన్ను ఎంతో ఆశ్చర్యపరచింది. అదో సంక్లిష్టమైన ప్రక్రియ. దారాలకు రంగులేయడం ఎంతో కష్టం. అందుకే ఫిక్కీ సంస్థ ద్వారా తేలియా రుమాల్‌ను దత్తత తీసుకుందామని నిర్ణయించుకున్నాం. ప్రోత్సాహం కరువైతే ఓ గొప్ప పనితనం మరుగునపడిపోతుంది. మన మట్టి మీద ప్రేమతో.. తెలంగాణ కళలు, సంస్కృతి మీద మూడు వందల పేజీల పుస్తకం రాశాను. అందుకోసం ఎనిమిది నెలలకు పైగా లోతైన అధ్యయనం చేశాను. చేనేత, నగలు, వారసత్వ ప్రదేశాలు.. ఇలా పది అధ్యాయాలున్న ఈ పుస్తకాన్ని నెలాఖరులో ఆవిష్కరించనున్నాం. ఇందులో అషుర్‌ఖానా, పురానా హవేలి, దోమకొండ కోట లాంటి వాటి గురించి ఆసక్తికరమైన విషయాలు చెప్పబోతున్నా. తెలంగాణ ఘనతను ప్రపంచానికి చాటిచెప్పే రచన ఇది. మాది ఉమ్మడి కుటుంబం. నాకు ఇద్దరు పిల్లలు. ఇంటి బాధ్యతలు చూసుకుంటూనే వ్యాపారం నిర్వహించడం అలవాటైంది. మనం ఏ స్థానంలో ఉన్నా మహిళగా అన్ని బాధ్యతలూ నిర్వర్తించాల్సిందే. అలా అని ఎప్పుడూ మన మెదడులో అడ్డుగోడలు నిర్మించుకోకూడదు. స్వేచ్ఛగా ఆలోచించగలిగితేనే లక్ష్యాన్ని సాధించగలం.

**మహిళల అభివృద్ధి లక్ష్యంగా..**

ఫిక్కీతో నా అనుబంధం పద్దెనిమిది ఏండ్లుగా కొనసాగుతున్నది. ట్రెజరర్, ప్రోగ్రామ్ డిజైనర్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ.. ఇలా వివిధ హోదాల్లో పనిచేశాను. ఇప్పుడు చైర్‌పర్సన్! ఈ ప్రస్థానం ఎంతో సంతోషాన్నిచ్చింది. ఈ ఏడాది మా లక్ష్యం సస్టెయినింగ్ హర్ ఎబిలిటీస్.. మహిళ సామర్థ్యాల అభివృద్ధికి తోడ్పడటం. లక్ష్యాలు, సంస్కృతి, విద్య, ఆరోగ్యం.. ఈ నాలుగు అంశాలూ మూలస్తంభాలుగా ముందుకు వెళ్తాం. ఐడియా స్థాయి నుంచే మహిళావ్యాపార వేత్తలకు తోడుగా ఉండాలనుకుంటున్నాం. ఇప్పటికే వ్యాపారాలు నడుపుతున్నవారు సమకాలీన పరిజ్ఞానాన్ని, ఆధునిక నైపుణ్యాన్ని పెంచుకోవడానికి మా వంతుగా సాయపడుతున్నాం. ఆ ప్రయత్నంలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లాంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల సహకారం తీసుకునే ఆలోచన ఉంది. ఫిక్కీ బోర్డు స్థాయిలో మరింత మంది మహిళల్ని చూడాలని నా ఆకాంక్ష. రీతూషా తన భర్త వ్యాపారంలో పాలుపంచుకుంటున్నది అని అనిపించుకోవడం కన్నా, రీతూషా ఒక జువెలరీ డిజైనర్, ఫిక్కీ ప్రతినిధి.. ఇలా అనిపించుకోవడం నాకు సంతోషాన్నిస్తుంది. ఆ ముద్ర కోసం ఎంత కష్టపడటానికైనా సిద్ధం.

# శిల్పా కల్చర్!



గుర్తింపు తెచ్చుకోవాలంటే ఐఐఎమ్‌లోనే చదవాలా? అవార్డులు అందుకోవాలంటే బహుళజాతి కంపెనీలే స్థాపించాలా? అవసరం లేదు. ప్రతిభ సరిపోతుంది. పట్టుదల తోడైతే విజయం దానంతట అదే వరిస్తుంది. సూర్యాపేటకు చెందిన నెమరుగొమ్ముల శిల్ప " విజయరహస్యం ఇదే. పట్టు చీరల వ్యాపారం చేసిన అనుభవంతో ఈ రంగంలోకి అడుగు పెట్టిందామె. 'లీఫ్ టు క్లాత్' కాన్సెప్ట్‌తో సక్సెస్‌ఫుల్ ఆంత్రపెన్యూర్‌గా ఎదిగింది. సూర్యాపేటకు చెందిన నెమరుగొమ్ముల శిల్ప సాధారణ గృహిణి. డిగ్రీ వరకు చదివింది. పదిహేనేండ్లు పట్టు చీరల వ్యాపారం చేసింది. ఇది కాదు.. కొత్తగా ఇంకేమైనా చేయాలని సంకల్పించింది. మహిళలు అంతగా ఆసక్తిచూపని సెరికల్చర్ రంగంలో అడుగుపెట్టింది. భర్త రవీందర్ రావు సహకారంతో సూర్యాపేట పక్కనే ఉన్న తిమ్మాపురంలో తొమ్మిది ఎకరాలు కొనుగోలు చేసింది. మల్బరి సాగుకు ఆ నేలలు అనుకూలమో, కాదో తెలుసుకునేందుకు మట్టి పరీక్షలు చేయించింది. సానుకూలమైన ఫలితాలు రాగానే.. సేంద్రియ విధానంలో మల్బరి సాగు ప్రారంభించింది. గతంలో పట్టు పురుగుల గుడ్లను బెంగుళూరు, మైసూర్ తదితర ప్రాంతాల నుంచి రైతాంగం దిగుమతి చేసుకునేది.

ఈ పంట కాలపరిమితి ఇరవై రోజులే కావడంతో.. గుడ్ల సరఫరాలో ఆలస్యం కారణంగా నష్టాలు వచ్చేవి. దీంతో ఇక్కడే పట్టుగూళ్ల పెంపకాన్ని చేపట్టాలని నిర్ణయించుకుంది శిల్ప. మరింత నైపుణ్యం కోసం మల్బరి సాగు, పట్టుపురుగుల పెంపకంపై బెంగుళూరులో శిక్షణ తీసుకుంది. ప్రస్తుతం, ప్రభుత్వ సహకారంతో ఛాకీ సెంటర్‌ను ఏర్పాటు చేసుకుని తిమ్మాపురంలోనే పట్టుగూళ్లను ఉత్పత్తి చేస్తున్నది. లాభాల బాటలో నడుస్తున్న వ్యాపారాన్ని చూసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గింపు ధరలో ఆటోమెటిక్ సిల్క్ రీలింగ్ మెషీన్ మంజూరు చేశాయి. అలా రూ.3 కోట్ల పెట్టుబడితో మౌలిక సదుపాయాలు సమకూర్చుకున్నది శిల్ప. గత నాలుగేండ్లుగా, ఇక్కడ ఏర్పాటు చేసిన రీలింగ్ మెషీన్‌పై పట్టు దారం తయారవుతున్నది. సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలతోపాటు తెలంగాణలోని పలు ప్రాంతాలకు పట్టు గూళ్లు, దారాలు సరఫరా అవుతున్నాయి.

**లీఫ్ టు క్లాత్ కాన్సెప్ట్‌తో..**

పెండ్లి వేడుకలైనా, పండగ సంబురాలైనా, శుభకార్యమైనా.. పట్టువస్త్రాల రెపరెపలే ప్రత్యేకతను చాటుతాయి. అయితే వస్త్రాల తయారీకి ఉపయోగించే 'పట్టు' దారం ఉత్పత్తి ఎంతో సంక్లిష్టమైన ప్రక్రియ. పట్టు గూళ్ల నుంచి దారాన్ని తీయడం.. దాన్ని వస్త్రాల తయారీకి అనుగుణంగా రెండు మూడు పోగులు కలిపి పురివేయడం.. తదితర పనులన్నీ రీలింగ్ యంత్రంపై చేస్తారు. దీన్ని 'లీఫ్ టు క్లాత్' కాన్సెప్ట్‌తో సమర్థంగా నిర్వహిస్తున్నది శిల్ప. ఆమె నెలకొల్పిన ఎస్ఆర్ సిల్క్ కంపెనీ పట్టు దారాలను తయారుచేసే స్థాయికి ఎదిగింది. పట్టువస్త్రాల తయారీ దిశగా కంపెనీని తీసుకెళ్లడమే తన లక్ష్యం అంటున్నది శిల్ప.

**వీ హబ్ తోడ్పాటు**

వీ హబ్ శిక్షణ కార్యక్రమాలు శిల్ప వ్యాపార అభివృద్ధికి దోహదపడ్డాయి. దీనివల్ల అకౌంటింగ్, మార్కెటింగ్, బ్యాంకింగ్ వంటి అంశాలపై అవగాహన పెరిగింది. ఆ నైపుణ్యమే ఆమెకు మహిళా పారిశ్రామిక వేత్తగా గుర్తింపు తెచ్చిపెట్టింది. జాతీయ స్థాయి పురస్కారంతోపాటు తెలంగాణలో ఉత్తమ రైతు, రైతుమిత్ర వంటి అవార్డులను అందుకున్నది శిల్ప. పత్తి లాంటి పంటలను సాగు చేసి నష్టపోయే బదులు, సెరి కల్చర్‌వైపు అడుగులు వేయాలని రైతులకు సూచిస్తున్నదామె.

# పోషకాలతో.. పొడవాటి కురులు

మన ఆరోగ్యాన్ని జుట్టు పట్టిచూపుతుంది. రంగు మారితే ఒక సమస్య,మందం తగ్గితే ఒక రుగ్మత, ఊడితే ఒక ఉపద్రవం. ఇక, బట్టతల వస్తే బ్రహ్మాండం బద్దలైనంత పెద్ద గండమే. కాబట్టి మీ కేశాలను ఆరోగ్యంగా ఉంచుకోండి. రోగాలను ఆమడదూరంలో ఉంచండి.

జుట్టు కాంతిహీనంగా, పెళుసుగా ఉంటే, మందం తగ్గినట్టు అనిపిస్తుంటే పోషక విలువల లోపం ఉన్నట్టు. వెంట్రుకలు రాలిపోవడాన్ని పౌష్టికాహారం అరికడుతుంది. కాబట్టి, సరైన మోతాదులో ప్రొటీన్లు తీసుకోవాలి.విపరీతమైన డైటింగ్ వల్ల కూడా వెంట్రుకలు రాలిపోతాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు లోపించడం, బాగా రిఫైన్ చేసిన కార్బొహైడ్రేట్లు ఉన్న ఆహారం తీసుకోవడం కూడా ఇందుకు కారణమే. స్థూల, సూక్ష్మ పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారంతో జుట్టు రాలడాన్ని అరికట్టవచ్చు.

వెంట్రుకల ఆరోగ్యానికి అత్యావశ్యకమైన పోషకాలలో విటమిన్-ఎ ఒకటి. గుమ్మడి గింజలు, పాలకూర, పాలు, పెరుగు.. విటమిన్-ఎ నిధులు. ఇక విటమిన్-సి శరీరం ఐరన్‌ను శోషింపజేసుకోవడంలో తోడ్పడుతుంది. ఆరోగ్యకరమైన కురుల తయారీకి సహకరిస్తుంది. ఉసిరి, నిమ్మ, బెల్ పెప్పర్స్, జామ, స్ట్రాబెర్రీ.. విటమిన్-సి వనరులు.

బయోటిన్‌గా పిలిచే విటమిన్-బి 7 కుదుళ్ల పనితీరును



మెరుగుపరుస్తుంది. కెరాటిన్ ఉత్పత్తిని పెంచుతుంది. జుట్టు విపరీతంగా రాలిపోయే రుగ్మత.. అలోపీసియా చికిత్సలో బయోటిన్‌ను ఉపయోగిస్తారు. ఇది బట్టతలను నివారించడంలోనూ సహాయకారిగా ఉంటుంది. బాదం, కాలీఫ్లవర్, పుట్టగొడుగులు, గుడ్లు, గోధుమ పొట్టు బయోటిన్ గనులు.శరీరంలో ఐరన్ స్థాయులు తగ్గిపోవడం కూడా బట్టతలకు దారితీస్తుందని అధ్యయనాల్లో తేలింది. వేయించిన శనగలు, మెంతి చిక్కి లేదా లడ్డు, బఠాణీలు, రాజ్మా, జీడిపప్పు శరీరంలో ఐరన్ లోపానికి మంచి మందులు.

వెంట్రుకలు ఆరోగ్యంగా పెరగడానికి, దృఢంగా ఉండటానికి అత్యవసరమైన ఖనిజాల్లో జింక్ ముఖ్యమైంది. పప్పులు, గుమ్మడిగింజల్లో జింక్ పుష్కలంగా ఉంటుంది. అయితే, జింక్ ఎక్కువైతే ప్రయోజనాలు తిరగబెడతాయి. అందువల్ల పోషక లోపాలు తలెత్తిన సందర్భాల్లో సప్లిమెంట్లను తగిన మోతాదులోనే తీసుకోవాలి.

చివరగా, వెంట్రుకలు రాలిపోవడాన్ని నివారించాలంటే ఆహారంలో తగినన్ని ప్రొటీన్లు ఉండాలి. రోజువారీ ఆహారంలో పాలు, పెరుగు, గుడ్లు, చిక్కుళ్లు, చికెన్, ఫిష్, పనీర్.. వీటిలో కనీసం మూడు పదార్థాలు ఉంటేనే శరీరానికి అవసరమైన ప్రొటీన్లు అందుతాయి. కురుల పెరుగుదలకు ముడిపదార్థాలూ దొరుకుతాయి.

# ట్రాన్స్‌ఫర్మేషన్!

ట్రాన్స్ జీవితాల్లో ట్రాన్స్‌ఫర్మేషన్‌మొదలైంది. ఇక నుంచీ యాచకులుగా భావించాల్సిన పన్లేదు. ఇంకో రూపంలో ఊహించుకోవాల్సిన అవసరం లేదు. వాళ్లిప్పుడు స్వయం ఉపాధి బాటలో నడుస్తున్నారు. సృజనాత్మకతకు మెరుగులు దిద్దుకుంటున్నారు. తెలంగాణ సర్కారు చేయూతతో మార్పు జెండా ఎగరేస్తున్నారు.

ట్రాన్స్‌జెండర్లు అంటేనే సమాజంలో చులకన భావం. ఆత్మీయులు సైతం చీదరించుకునే దయనీయ స్థితి. లింగమార్పిడి చేయించుకున్న వ్యక్తుల జీవితాలైతే మరీ దుర్భరం. చదువులేక, స్వశక్తితో ఎదిగే స్తోమత లేక, ఎవరూ ఉపాధినివ్వక, జీవనం సాగించే మార్గం తెలియక.. అనేక మంది భిక్షాటన చేస్తూ పొట్టపోసుకుంటున్నారు. అటు ఇటుకాని ఆ జీవితాలను ఆదుకున్న ప్రభుత్వాలే లేవు. కానీ, దేశంలోనే తొలిసారిగా తెలంగాణ సర్కారు ఆ దిశగా చర్యలు చేపట్టింది. ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి శిక్షణ ఇచ్చి గౌరవప్రదమైన జీవితానికి అవకాశం కల్పించింది.

ట్రాన్స్‌జెండర్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసింది. రూ.2 కోట్ల నిధులు కేటాయించింది. మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో.. ఉమెన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధులతో 23 మందితో శిక్షణ కార్యక్రమానికి నాంది పలికింది. తొలుత ప్రభావన జూట్ అండ్ అలైడ్ ఫైబర్స్ మల్టీస్టేట్ ఉమెన్స్ కో ఆపరేటివ్ సొసైటీ, ట్రాన్స్ ఈక్వాలిటీ సొసైటీ అండ్ మౌంట్ ఫోర్డ్ సోషల్ ఇన్‌స్టిట్యూట్‌ల సహకారంతో కూకట్‌పల్లిలోని దుర్గాబాయి శిశు వికాస కేంద్రంలో 21-55 ఏండ్ల వయసు ట్రాన్స్‌జెండర్స్‌కు జూట్ బ్యాగుల తయారీలో శిక్షణ ఇప్పించింది. డిజైన్ కటింగ్, స్టిచింగ్.. ఇలా అన్ని విధాలుగా తర్ఫీదునిచ్చింది.



**దేశంలోనే మొదటి యూనిట్..**

ఉపాధి శిక్షణతో సరిపెట్టకుండా ట్రాన్స్‌జెండర్లు స్వశక్తితో ఎదిగేందుకు కావలసిన అన్ని చర్యలనూ తీసుకున్నది తెలంగాణ ప్రభుత్వం. అందులో భాగంగా దివ్యాంగుల, లింగమార్పిడి వ్యక్తుల సాధికారత శాఖ, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రూ.54,79,226 వ్యయంతో సూరారంలో జూట్‌బ్యాగుల తయారీ కేంద్రాన్ని నెలకొల్పింది. ఈ సంస్థ ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ వ్యక్తుల నుంచి ఆర్డర్లను తీసుకుంటున్నది. ట్రాన్స్‌జెండర్ల ద్వారా ల్యాప్‌టాప్, షాపింగ్ జూట్ బ్యాగులను ఉత్పత్తి చేయిస్తూ.. మార్కెటింగ్ బాధ్యతలనూ తలకెత్తుకున్నది.

ఇక్కడ శిక్షణ పొందిన ట్రాన్స్‌జెండర్లకు ఏడాది పాటు ఉపాధి కల్పిస్తున్నది. ఇప్పటికే కొందరు సొంతంగా యూనిట్లు పెట్టుకున్నారు. మరి కొందరు విద్యా సంస్థలలో క్రాఫ్ట్ టీచర్లుగా స్థిరపడుతున్నారు. నెలనెలా జీతాలు అందు కుంటున్నారు. దీంతో శిక్షణ కోసం ముందుకు వస్తున్నవారి సంఖ్య మరింత పెరుగుతున్నది. ట్రాన్స్‌జెండర్ల కమ్యూనిటీలో ఇదో సరికొత్త పరిణామం.

**వసతి.. ఉపకార వేతనాలు.. రుణాలు**

తొలుత 45 రోజుల పాటు జరిగే జూట్‌బ్యాగుల శిక్షణ శిబిరంలో రోజుకు రూ.200 చొప్పున ఉపకారవేతనం ఇస్తారు. ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తారు. శిక్షణ అనంతరం ఏడాదిపాటు ఉపాధి కల్పిస్తూ.. ఆ సమయంలో నెలకు రూ.15,600 వేతనం చెల్లిస్తారు. ఇది కాకుండా.. రవాణా, భోజన వసతి అదనం. ఉబెర్, ఓలా తదితర రవాణా యాప్స్ ద్వారా అనేక ఉపాధి అవకాశాలు పుట్టు కొస్తున్నాయి. వ్యాపార నిర్వహణలో ఓ వాహనం తప్పనిసరి కూడా. దీంతో టూవీలర్, త్రీవీలర్ రైడింగ్‌లో శిక్షణ అందిస్తున్నారు. ఇందుకోసం దుర్గాబాయి శిశు వికాసకేంద్రంలో ఓ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేశారు. శిక్షణ పూర్తయినవారు యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు రుణాలను మంజూరు చేస్తున్నారు. బ్యాంకు లింకేజీ లేకుండా రూ.50 వేలు నేరుగా అందిస్తుండగా, 80 శాతం సబ్సిడీపై లక్ష, 70 శాతం సబ్సిడీపై 2 లక్షలు, 60 శాతం సబ్సిడీపై 2 లక్షల నుంచి 10 లక్షల వరకు రుణాలను మంజూరు చేస్తున్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101